VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

703074

"విశాలాంధ్ర" చందా వివరాలు

దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44–00	....	రు. 58–00
6 నెలలకు	22–00	....	29–00
3 నెలలకు	11–25	....	14–50
నెలకు	3–75	....	5–00

సంపుటి 19 సంచిక 199] విజయవాడ 9—10—1969 గురువారం [6 పేజీలు 12 పై.

హైప్రెషర్ బాయిలర్ కర్మాగారానికి లాభాలు

తిరువు, అక్టోబరు 8

ప్రభుత్వ రంగంలోని హైప్రెషర్ బాయిలర్ కర్మాగారం గత సంవత్సరంకన్న ఈ సంవత్సరం గణనీయమైన లాభం సంపాదించింది. గత సంవత్సరం రు. 47 లక్షలు లాభం రాగా ఈ సంవత్సరం రు. 2.59 కోట్లు వచ్చింది.

భారతదేశంతో ముఖాముఖి చర్చలకు పాక్ సుముఖత

న్యూయార్క్‌లో పాక్ మంత్రితో చర్చలు జరిపి వచ్చిన శ్రీ దినేష్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 8

ఐరాసలో పాకిస్తాన్ సమాచార మంత్రితో తాను చర్చలు జరిపిన దానినిబట్టి పాకిస్తాన్ వైఖరిలో గుర్తించదగిన మార్పు కనిపించిందని, భారత్‌తో ముఖాముఖి చర్చలకు పాక్ సుముఖతను వ్యక్తం చేసిందని విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేడిక్కడ విమానాశ్రయంలో పత్రికా విలేకరులతో అన్నారు.

శ్రీ దినేష్‌సింగ్ ఐక్యరాజ్య సమితి సాధారణ సమావేశానికి హాజరై నేటి ఉదయం యిక్కడకు వచ్చారు.

భారత - పాకిస్తాన్ సమస్యలను అంతర్జాతీయ వేదికలలో చర్చించడంకన్న ద్విపక్ష సంప్రదింపులు జరపాలనే విషయంలో పాకిస్తాన్ వైఖరిలో గుర్తించదగిన మార్పొచ్చిందని చెప్పారు.

భారత - పాకిస్తాన్ అభిప్రాయభేదాలు ఉభయ దేశాల మధ్య ప్రత్యక్ష సంప్రదింపుల ద్వారానే పరిష్కార మవుతాయనేది మొదటి నుంచి భారత ప్రభుత్వ దృక్పథం. పాకిస్తాన్ కూడ ఈ దృక్పథం వైపుగా వచ్చినందుకు తాను సంతోషిస్తున్నానని శ్రీ సింగ్ అన్నారు.

కాశ్మీర్‌పై చర్చ జరగాలని పట్టుబడే విషయంలో పాకిస్తాన్ వైఖరిలో సడలింపు వున్నదాలని ప్రశ్నించగా కాశ్మీర్‌తోసహా అన్నిసమస్యలను చర్చించాలని రావల్‌పిండి చర్చలా కోరుతున్నదని చెప్పారు.

అవగాహన వాతావరణం యేర్పడి ఒకరివల్ల ఒకరికి అనుమానాలు తగ్గితే సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనడం సులభమవుతుందనేది భారతప్రభుత్వ ఉద్దేశ్యమని తెలిపారు.

అరబ్ దేశాల విచారం

రాబట్ ముస్లిం శిఖరాగ్ర సభలో జరిగిన దానికి తీవ్రవిచారాన్ని వ్యక్తంచేస్తూఆసభలో పాల్గొన్న దేశాల విదేశీ మంత్రులంతా న్యూయార్క్‌లో తనకు తెలిపారని శ్రీ దినేష్ సింగ్ అన్నారు.

ఎక్కడైనంగా ఆహ్వానాన్ని అందజేసిన అనంతరం సభలో పాల్గొనడానికి భారత దేశాన్ని అనుమతించకపోవడం చాల తప్పు. శిఖరాగ్రసభ ద్రష్టగా కాకుండనే ప్రయోజనం దృష్టితో పాకిస్తాన్ తీసుకున్న వైఖరికి తాపేమీ చేయలేకపోయామని అయా దేశాల విదేశాంగ మంత్రులు అన్నారని శ్రీ దినేష్ సింగ్ అన్నారు.

ఈ సంతాయితో తమకు సంతృప్తి కెందారా అని ప్రశ్నించగా రాబట్‌కు వెళ్ళిన ప్రతినిధివర్గం సభ్యులతో చర్చించేంతవరకు తాను ఒక అభిప్రాయానికి రాలేనని ఆయన తెలిపారు.

అమెరికా విదేశాంగమంత్రి విలియం రోజర్స్‌తో తాను జరిపిన చర్చలలో హానోయ్‌తో భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయం ప్రతిపత్తి పెంచే విషయం చర్చకు వచ్చిందని అన్నారు. అయితే యీ విషయంలో నిర్ణయం తీసుకొనడం భారతదేశ స్వప్రయోజనాలను అని. ఈ విషయంలో లోకం చేయకోవడం యే దేశానికి సమంజసం కాదని చెప్పారు.

రోజర్స్ అమెరికాప్రభుత్వవైఖరిని పేర్కొన్నారు. హానోయ్‌లో తాము యేమి చేయవలసి వచ్చినా అది వియత్నాం సమస్యకు శాంతియుత పరిష్కారాన్ని కనుగొనడానికితప్ప మరే మినహాయింపుతోనూ కాదు. ఉత్తర వియత్నాంతో తాము యేవిధంగా వ్యవహరించినా అది ద్విపక్షసమస్య మాత్రమేగాని ఎవరికీ వ్యతిరేకమైనది కాదని శ్రీ దినేష్ సింగ్ తెలిపారు.

హానోయ్‌లో భారత దౌత్యబృందం ప్రతిపత్తి పెంచే విషయంలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించగా ప్రభుత్వానికి తానింకా యే సిఫార్సును సమర్పించలేదని అన్నారు.

ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి అబ్బా ఎబెన్‌తో జరిపిన చర్చలపై వ్యాఖ్యానించడానికి ఆయన నిరాకరించారు.

వచ్చే డిసెంబరు సాధారణ సమావేశానికి ముందుగా అలీన దేశాల శిఖరాగ్ర సభ జరపాలని న్యూయార్క్‌కు వచ్చిన అలీన దేశాల విదేశాంగ మంత్రులు నిర్ణయించారు. దీనికి గాను వచ్చే యేడాదిలో నాన్హాక్ కమిటీ సమావేశం జరుగుతుంది. న్యూయార్క్‌లో జరిగిన చర్చలలో ప్రాతినిధ్యం వహించిన దేశాలు ఆ సమావేశానికి హాజరవుతాయని అయన తెలియజేశారు.

తూర్పుజర్మనీతో సంబంధాలు

తూర్పు జర్మనీతో భారత సంబంధాలు అభివృద్ధి కెందుకున్నాయని శ్రీ దినేష్‌సింగ్ చెప్పారు.

తూర్పుజర్మనీలో వాణిజ్య కార్యాలయాన్ని ప్రారంభించడంతో ఉభయుల అయిందని అన్నారు.

ఉభయ దేశాల మధ్య భవిష్యత్తు స్థాయి సంబంధాలు పరిస్థితి అవసరాలపై ఆధారపడి ఉంటాయని అయన తెలిపారు.

గాంధీ జీవిత చిత్ర కళాశిల్పి ప్రదర్శన తిలకిస్తున్న ప్రజలు.

ప్రజల్ని ఆకర్షిస్తున్న గాంధీ చిత్ర ప్రదర్శన

విజయవాడ మధుగార్డెన్స్‌లో

విజయవాడ, అక్టోబరు 8

గాంధీజీ ఏ విధానంపరమనూ, వస్త్రధరణనూ మనకు బోధించారో అలాంటి సౌమ్య, ఆశ్రమ వాతావరణంలో కూడిన విజయవాడ మొగల్రాజపురంలోని మధుగార్డెన్స్‌లో గాంధీజీ శత జయంతి సందర్భంగా గాంధీజీ జీవిత విశేషాలను ప్రతిబింబించే దక్కనిచిత్ర శిల్పి, కళా ప్రదర్శన ఒకటి. గాంధీ హిస్టారికల్ సొసైటీ, గాంధీజీస్ ఫౌండేషన్ సొసైటీల సహకారంతో ఆంధ్ర ఎకాడెమీ ఆఫ్ ఆర్ట్స్ మరియూ మధు 'గార్డెన్స్' సంస్థలు సంయుక్తంగా యేర్పాటు చేశారు.

యీ చిత్రకళా ప్రదర్శన 9 వ తేదీవరకు ఉంటుంది. ఈ ప్రదర్శనలో గాంధీజీ జననం నుండి అంతిమయాత్ర వరకు వివిధ ఘట్టాలపై ఛాయా చిత్రములు, శిల్పములు, గాంధీజీ ధరించిన వస్త్ర వాహనములు, స్కెచ్‌లు పోస్టర్లు తీర్చి దిద్దారు. అంతేగాక ధాన్యంపై చిత్రీకరణ, అద్దాలపై చిత్రీకరణ, గుంటూరు శ్రీల కళాశాల లెక్చరర్ సి. యస్. యస్. వట్టాయక్ మలచిన శిల్పాలు యీ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలు.

అన్నిటికంటే చెప్పుకోతగ్గ విశేషం. అపూర్వ వస్తువు గాంధీజీ కాలిచప్పు.

1933 లో గాంధీజీ తెనాలి వచ్చినసందర్భంగా శ్రీ మట్టా నరసయ్యకుమారుడు నారాయణరావు (శిల్పి) గాంధీజీని దర్శించి, వారి పాదధూళి నిమిత్తం పాదాలు స్పృశించారు. గాంధీజీ కదలిపోగా, ఆ కాలి చెప్పు మాత్రం నారాయణరావు వద్దమైంది. ఆ కాలి చెప్పును వారు స్వయంగా తెచ్చి, నేటి ప్రదర్శనకో ఉంచారు.

మరొకటి. గాంధీజీ స్వదస్తూరితో తనకు వ్రాసినపత్రం ఒకటి. శ్రీయస్. వి. కృష్ణారావు యీ ప్రదర్శనలో ఉంచారు. ఈ ప్రదర్శన రాబోయే భాగాలుగా విభజింపబడినది.

1. గాంధీజీ జననంనుండి అంతిమ యాత్రవరకు వివిధ ఘట్టాలపై ఛాయా చిత్రాలు.

2. శిల్పములు, గాంధీజీ ధరించిన వస్త్ర వాహనములు.

3. వివిధ వర్ణములలో చిత్రీకరణ (పెయింటింగ్)

మిగతా 5 వ పేజీలో

ప్రపంచ కార్మిక సమాఖ్య అధ్యక్షులు బిటొస్సీ మృతి

న్యూఢిల్లీ, అక్టోబరు 7

ప్రపంచ కార్మిక సమాఖ్య అధ్యక్షులు ఆర్. బిటొస్సీ మృతి చెందినట్లు, సమాఖ్య కేంద్ర కార్యాలయంనిన్న ప్రకటించింది.

బిటొస్సీవయస్సు 70ఏండ్లు. ఆయన స్వతహాలోహకార్మికుడు, 1961 లో జరిగిన ప్రపంచ కార్మిక సమాఖ్య మహాసభలో అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

కాంగ్రెసు అభ్యర్థికి మెజారిటి 1274

హైద్రాబాద్, అక్టోబర్ 8

గుడివాడ ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సుబ్రహ్మణ్యానికి 28.140 ఓట్లు పోలవ్వగా మార్క్సిస్టు అభ్యర్థి శ్రీ పుట్టగుంట వెంకటసుబ్బారావుకు 24 866 ఓట్లు లభించాయి.

నిన్న అందిన కొన్ని వార్తల ప్రకారం కాంగ్రెసు అభ్యర్థికి 802 ఓట్లు మాత్రమే మెజారిటీ లభించినట్లు ఇవ్వాం — సం॥

ఐదవ ఉక్కు ఫ్యాక్టరీకి ప్రణాళికా సంఘం ఆమోదం

న్యూఢిల్లీ, అక్టోబరు 8

30 లక్షల టన్నుల ఉక్కు దిమ్మలను ఉత్పత్తి చేయగల మరో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రణాళికా సంఘం ఆమోదించింది.

1978-79 నాటికి దేశంలో పెరిగే ఉక్కు అవసరాలదృష్ట్యా, ఈ ఫ్యాక్టరీ నిర్మాణం అవసరమని అభిప్రాయపడినట్లు తెలిస్తోంది.

ఇనుము, ఉక్కు శాఖ అధికారులు, ప్రణాళికా సంఘం ప్రతినిధులు, ఉక్కును ఉపయోగించే వివిధ శాఖల, పరిశ్రమల ప్రతినిధులతో ఏర్పాటుచేసిన స్థాయీ సంఘం ఈ విషయంలో చేసిన సిఫారసును ప్రణాళిక సంఘం ఆమోదించింది.

నాల్గవ, అయిదవ ప్రణాళికా కాలాలలో ఇనుము, ఉక్కు పరిశ్రమల అభివృద్ధి వేగకాల రచనకు సహాయపడేందుకు గాను ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

ఆగాఖాన్ వివాహం

లండన్, అక్టోబరు 7

రెండుకోట్ల ముస్లిం ప్రజల నాయకుడు ఆగాఖాన్ నేడొక ప్రకటనచేస్తూ తన్ను క్రిస్టన్‌స్టువర్టు అనేఇంగ్లీషు యువతిని తాను వివాహం చేసుకోబోతున్నట్లు తెలియజేశారు. ఆగాఖాన్ వయస్సు 32 సంవత్సరాలు. వివాహవేడయాన్ని పారిస్‌లోను, లండన్‌లోను ఒకేసారి ప్రకటించారు.

రాష్ట్రపతికి ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్ల విజ్ఞప్తి

హైద్రాబాద్, అక్టోబరు 7

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి గత శనివారం ప్రైవేట్ మెడికల్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్రపతి నిలయంలో కలుసుకొని మెమోరాండం సమర్పించారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి తమ పూర్తి మద్దతు యిస్తామని వారు ప్రకటించారు. అలోపతి వైద్యం చేస్తున్న వారికి అనుభవం ప్రాతిపదికపై గుర్తింపు యివ్వాలని అందుకు కేంద్ర ఆరోగ్యశాఖకు సూచన చేయాలని వారు కోరారు.

ప్రతినిధివర్గం కోర్కెలను శ్రీ వి. వి. గిరి సావధానంగా విని వారి దీర్ఘకాల పరిష్కారానికి హామీ యిచ్చారు.

త్వరలో గఫార్‌ఖాన్ పంజాబ్ పర్యటన

న్యూఢిల్లీ, అక్టోబరు 8

గురునానక్ 500 జయంత్యుత్సవ సందర్భంగా పంజాబ్‌లో పర్యటించవలసిందిగా సరిహద్దు గాంధీ అబ్దుల్ గఫార్‌ఖాన్ పంజాబీ మాజీ ముఖ్యమంత్రి శ్రీ గురుముఖ్ సింగ్ ముసాఫిర్ ఆహ్వానించారు.

అందుకు గఫార్‌ఖాన్ అంగీకరించారు. అయితే తుదిగా కార్యక్రమాన్ని త్వరలో రూపొందిస్తారు.

గురునానక్ జయంతిరోజు అమృతసర్‌లో పంజాబీ విశ్వవిద్యాలయ ప్రారంభోత్సవానికి గఫార్‌ఖాన్ హాజరు కావచ్చును.

5 లక్షలమందిచే గాంధీ దర్శన తిలకింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 8

రాజఘాట్‌లోని గాంధీ దర్శన్ ఎగ్జిబిషన్‌ను అక్టోబరు 2వ తేదీనుండి ఇప్పటివరకు 5 లక్షల మందికి పైగా సందర్శించారు.

ఎక్కువ మంది ప్రజలు ఆదివారంనాడు సెలవు రోజులలోనూ వస్తున్నారు. ప్రతిరోజు మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 8 గంటల వరకు ఎగ్జిబిషన్ ఉంటున్నది.

ప్రతిరోజు సాయంత్రం ఎగ్జిబిషన్ స్థలానికి ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. సాంస్కృతిక కార్య క్రమాలను ఉచితంగా ప్రదర్శిస్తున్నారు.

గొడ్డళ్ళతో ఇద్దరు హరిజనుల్ని నరికిన ఘోరం

బొంబాయి, అక్టోబరు 8

గాంధీ జయంతి సందర్భంగా నాసిక్ జిల్లాలోని రౌంట్ గ్రామంలో అగ్రకులాలవారు ఇద్దరు హరిజనులను గొడ్డళ్ళతో నరికారు.

ఈ ఇద్దరు హరిజనులు. శ్రీహరి శివరామ్ గారి, కాశీనాథ్ శివరామ్ గారి. వీరిద్దరూ రిపబ్లికన్ పార్టీ కార్యకర్తలు, అన్నదమ్ములూను.

పూర్వ చరిత్ర

ఇటీవల వచ్చిన వరదలమూలంగా ఈ గ్రామ హరిజనవాడ వరదలకు గురైంది. వరద తగ్గిన తరువాత ప్రదేశాన్ని కాలనీ అగ్రకులాల వారి ప్రయత్నం వ్యర్థమయింది.

వాసిక్ జిల్లాలో అగ్రకులాలవారి దుశ్చర్య

నిర్మించుకోవటానికి యివ్వాలని హరిజనులు డిమాండ్ చేశారు. వారికి ఒక ప్రదేశం కేటాయించబడింది. ఆ ప్రదేశం ఎత్తుపై వున్నందువల్ల హరిజనవాడ నీరు గ్రామంలోకి వస్తుందని. అందులో కాలనీ కట్టుకోకూడదని అగ్రకులాలవారు ఒత్తిడి చేశారు.

కాని ఈఇద్దరు కార్యకర్తలవల్లనే అగ్రకులాల వారి ప్రయత్నం వ్యర్థమయింది.

గాంధీ శతజయంతికి ఒకరోజు ముందుగా ఈ హరిజన కార్యకర్తలు తమ పొలంలో పని చేసుకుంటున్నారు. వీరి గుఱ్ఱము ఒకటి ప్రక్కనేవున్న అగ్రకులాలవారి పొలంలోకి వెళ్లింది. దానిని తోలుక వచ్చేందుకు హరి శివరామ్‌వెళ్ళగా అక్కడవున్న అగ్రకులస్తులు అతనిని గొడ్డళ్ళతో నరికి వేశారు. తమ సోదరుణ్ణి రక్షించేందుకు వెళ్ళిన కాశీనాథ్‌కు కూడా అదేగతి పట్టింది.

గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి వున్నదనీ, తమకు పోలీసు రక్షణ కావాలని ఈ యిద్దరు సోదరులు చాలా రోజుల క్రితమే పోలీసులకు తెలిపారు. కాని పోలీసులు ఏమీ పట్టించుకోలేదు.

వర్గరహిత సమాజ స్థాపనే మాధ్యేయం:

హైద్రాబాద్ సన్మానసభలో అల్‌ఫతా ప్రతినిధివర్గం స్పష్టీకరణ

హైదరాబాదు, అక్టోబరు 8

పెట్టుబడిదారులు, సామ్రాజ్య వాదులు చేతి నుండి పాలస్తీనా విమోచన కొరకు అల్‌ఫతా విముక్తి యోధులు యెన్ని ఇబ్బందులనైనా ఎదుర్కొని, అనుక్షణం ప్రాణత్యాగమైనా చేసి, ప్రస్తుత తరంలో కానున్నా, వచ్చేతరంలోనైనా పాలస్తీనాను ప్రజాస్వామ్య శక్తులు ఆక్రమించుకుంటే పాలస్తీనాలో మత, వర్గ కులాలకు అతీతమైన లౌకిక రాజ్యాన్ని స్థాపించడం, ఆ రాజ్యంలో ప్రజలందరు ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమానత్వం పొందేలా చూడటమే తమ విప్లవపంథా ఉద్దేశమని నిన్న సాయంత్రం హైద్రాబాదులో జరిగినహరంగ సభలో అల్‌ఫతా ప్రతినిధివర్గం వక్కాణించింది.

సామ్రాజ్యవాదం రోజుల్లో వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్‌కి అమెరికా అనేకమైన మారణాయుధాలను సమకూరుస్తున్నది. ఆ మారణాయుధాలు ప్రస్తుతం అల్‌ఫతా విప్లవ పంథాకి లేకున్నప్పటికి నీకు, శాంతి అనే ఆయుధాలున్నాయని ప్రపంచంలో వున్న లౌకిక ప్రజాతంత్ర శక్తులన్ని కూడా తమ పోరాటానికి తమ సహాయ సహకారాలను అందిస్తున్నాయని వారి సహాయ సహకారాలతో తమ విప్లవాన్ని ముందుకు తీసుకొని పోగలమని ప్రతినిధివర్గం పేర్కొంది.

శత్రువులకు అణుబాంబులు, విమానాలు, తుపాకులు తమకు లేకున్న తాము శత్రువుతో ముఖ్యంగా సామ్రాజ్యవాదులతో తమ యుద్ధాన్ని కొనసాగిస్తాం. వారి అణుబాంబులకు కొంత కాలం తాము గృహంలో, భూగర్భ బ్రెంచ్‌లో దాక్కుంటున్నామని సమయం ఆసన్నమైనప్పుడు శత్రువు బిరంలోకి ధైర్యంగా పోగామని ఈనాడు పాలస్తీనా ప్రజలలో యువకులకు, విద్యార్థులకు యుద్ధ శిక్షణ యివ్వడం జరుగుతున్నదని పాలస్తీనా విమోచన ఈ తరంలో జరగకున్నా కనీసం వచ్చే తరంలోనైనా సాధించి తీరతామని అల్‌ఫతా ప్రతినిధివర్గం తాము అంతిమ విజయం సాధించడం జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ప్రపంచంలో ఏ మూలనైనా సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి తమ ప్రజలు అండదండ ఉంటాయని సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగానైనదు విజయం సాధించిన దానిని

(మిగతా 2 వ పేజీలో)

శ్రీ డాంగేకు ఎ. పి. టి. యు. సి. నాయకుల సందేశం

హైదరాబాద్, అక్టోబరు 8

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే 70 వ జన్మదినోత్సవ సందర్భంగా ఎ. పి. టి. యు. సి. అధ్యక్షులు శ్రీ బోస్వర్లు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజ్‌బహదూర్ గౌడ్‌లు హైదరాబాద్‌నుంచి శుభ సందేశం పంపారు.

"మీ 70 వ జన్మదినోత్సవ సందర్భంగా ఎ.పి.టి.యు.సి అభినందనలుస్వీకరించండి. శ్రామిక జనాభా ప్రయోజనాలను, సోషలిస్టు లక్ష్య సాధనకు దీర్ఘకాలం మీరు ఆరోగ్యంగా పనిచేయాలని కోరుకుంటున్నాం" అని తమ సందేశంలో పేర్కొన్నారు.

వినోద యాత్రా కేంద్రాలుగా శ్రీశైలం, సాగర్‌ల అభివృద్ధి

కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెబుతానని శ్రీ గిరి

విజయవాడ, అక్టోబరు 8

నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టు ప్రాంతాలను పెద్ద వినోదయాత్ర కేంద్రాలుగా అభివృద్ధి చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి నచ్చ జెబుతానని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడ అన్నారు.

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ముగింపు సందర్భంగా శ్రీ గిరి వ్రతిపా విలేకరులతో పై విధంగా తెలిపారు.

ఆ రెండు ప్రాంతాలను అభివృద్ధిచేయవలసిన అవసరతనుగురించి కేంద్ర వినోదయాత్రల మంత్రి శ్రీ కరణ్‌సింగ్‌కు నచ్చ జెప్పగలనని ఆయన చెప్పారు.

ప్రపంచంలోని ప్రాజెక్టులలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు అతి పెద్దదని, దీని నిర్మాణం పూర్తి అయినందువలన, అనేక లక్షల ఎకరాలు సాగుకు ఇది తోడ్పడగలదని శ్రీ వి. వి. గిరి పేర్కొన్నారు.

నాగార్జునసాగర్‌నుంచి ఇప్పుడు శ్రీశైలం వెళ్ళడం సులభమని దీనిని యాత్ర కేంద్రంగా అభివృద్ధి చేస్తే, విదేశీ యాత్రికుల్ని కూడా ఆకర్షించవచ్చునని శ్రీ గిరి అన్నారు.

కర్నూలుజిల్లాలో శ్రీశైలం ప్రాజెక్టును చుట్టూవున్న ప్రాంతంలో సుందర దృశ్యాలు తనను ముగ్ధుణ్ణి చేశాయి. మల్లికార్జునస్వామి ఆలయం ఉండటంతో దైవభక్తి కేంద్రం కూడ అని అన్నారు.

తెలంగాణా సమస్య పరిష్కారం పట్ల శ్రీ గిరి ఆశాభావం

విజయవాడ, అక్టోబరు 8

తెలంగాణా పరిస్థితిపై తన అభిప్రాయాలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి తెలియజేశానని, సంతృప్తికరమైన పరిష్కారాన్ని కేంద్రం కనుగొంటుందని ఆశిస్తున్నానని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ఇక్కడ అన్నారు.

అనంతరం శ్రీశైలం ప్రాజెక్టును సందర్శించి సికింద్రాబాద్ వచ్చారు. నాగార్జున సాగర్ ఎడమ కాలువను సందర్శించారు.

ఇటీవల శ్రీ గిరి తెలంగాణా సమస్యపై మంత్రులు, శాసనసభ్యులు, వివిధ పార్టీల, ప్రజాసమితి నాయకులతో జరిపిన ఇదివరకు విషయం పాఠకులకు విదితమే.

రాష్ట్రపతి శ్రీ గిరి హైద్రాబాద్ చేరిక

హైద్రాబాద్, అక్టోబరు 8

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి శ్రీశైలం ప్రాజెక్టు నాగార్జునసాగర్‌లో మూడు రోజుల పాటు పర్యటించి నేటి మధ్యాహ్నం తిరిగి హైద్రాబాద్ చేరుకున్నారు.

ఆంధ్ర ప్రాంతంలో నవంబరు నుంచి

వైద్యోద్యోగుల ఆఫీసు బేరర్ల సమావేశం ఈనెల 12 న

హైద్రాబాద్, అక్టోబరు 8

ప్రభుత్వోద్యోగుల ఆందోళన సమీక్షించేందుకు ప్రత్యేకంగా ఈనెల 13 నుండి జరుగనున్న వైద్యోద్యోగుల సమ్మె పై ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆఫీసు బేరర్ల సమావేశం యిక్కడ ఎ. పి. టి. యు. సి. ఆఫీసులో ఈ నెల 12 న జరుగుతుంది.

సమావేశానికి తప్పనిసరిగా ఆఫీసు బేరర్లు హాజరు కావాల్సిందిగా కార్యదర్శి శ్రీ టి. రామచందర్ ప్రకటిస్తున్నారు.

మద్య నిషేధం రద్దు

రాష్ట్రగవర్నర్ చే ఉత్తర్వు జారీ

హైద్రాబాద్, అక్టోబరు 7

ఆంధ్ర ప్రాంతంలో నవంబరు 1 వ తేదీనుండి మద్యపానంపై నిషేధాన్ని తొలగిస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నరు నేడు ఒక ఉత్తర్వును జారీ చేశారు.

తెలంగాణా ప్రాంతంలో మద్యనిషేధం లేదు.

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో భాగంగా వుండగా 1946 లో ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధం విధించబడింది.

ప్రస్తుతం తెలంగాణాలో అమలులోవున్న అబ్కారీచట్టాన్ని మిగతారాష్ట్రానికి విస్తరించుటద్వారా ఆంధ్రప్రాంతంలో గల మద్యనిషేధాన్ని తొలగిస్తారు.

ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధాన్ని

మిగతా 5 వ పేజీలో

పరీక్షఫీజు చెల్లింపు గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్శిటీలో

హైద్రాబాద్, అక్టోబరు 7

నవంబరు డిసెంబరు మాసాల్లో జరిగే ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షలకు ఫీజులు చెల్లించే గడువును అక్టోబరు 31 వరకు పొడిగించామని యూనివర్శిటీ అధికారులు నేడిక్కడ ప్రకటించారు.

ఈ పొడిగించిన తేదీలోగా ఫీజులు చెల్లించేవారు ఎట్టి పెనాల్టీ రుసుంలేకుండా లేదనికూడా ప్రకటించారు.



పట్టణ ఆస్తులపై పరిమితికి బెంగాల్ ప్రభుత్వం యోచన

కలకత్తా, అక్టోబరు 6

పట్టణ ఆస్తులపై పరిమితి విధించే సమస్యను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రాష్ట్ర న్యాయశాఖమంత్రి శ్రీ భక్తభూషణ మండల్ నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

ఈ ప్రతిపాదనను గురించి ప్రధానితో చర్చించానని, ఆ సమస్యను పరిశీలిస్తున్నానని ఆమెతనతో చెప్పారని ఆయనతెలిపారు.

పట్టణ ప్రాంతాలలో వ్యక్తులు ఉన్న ఆస్తులకు విలువగట్టడానికి ఒక అంతరాష్ట్ర కమిటీని నియమించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పాడు.

పట్టణ ఆస్తులకు అత్యధికతర పద్ధతిలో ఎన్నులువేసే ప్రతిపాదనకూడ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన వెల్లడించారు.

భర్త, భార్య, ఒకచిన్నపిల్లను కలుపుకుంటానికి రు. 6[illegible] విలువగల ఆస్తిని పరిమితిగా విధించవచ్చు[illegible] తెలిపారు.

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా॥ డి. ఆర్. గాడ్గిల్‌తో తాను ఇటీవల చర్చలు జరిపానని అన్నారు

పరిమితిని విధించే ముందుగా విలువను నిర్ణయించే విధానానికి శ్రీ గాడ్గిల్ అనుకూలతను వ్యక్తం చేశారు.

మెక్సికో, యుగోస్లావియాలలో పట్టణ ఆస్తులపై పరిమితిని విధించారని శ్రీమండల్ తెలిపారు.

విశ్వధర్మ జిల్లా ప్రవేశం

విశాఖపట్నం, అక్టోబరు 8

క్రొత్తనౌక 'విశ్వధర్మ' నేడు విశాఖపట్నం రేవులో జిల్లాప్రవేశం చేసింది. దీని బరువు 12 900 టిల్లు టన్నులు. దీనితో ఇక్కడ 51 నౌకలు నిర్మించబడ్డాయి.

ఏజెంట్లు కావలెను

మా మంచి నాణ్యతగల టెక్స్‌టైల్స్‌ను సరిపడయం చేయుటకు 20 % డిస్కౌంట్ కమీషన్ పద్ధతిని ఏజెంట్లు కావలెను. వ్రాయండి.

GULMARG TEXTILE MILLS
LUDHIANA

నెలకు రు. 10/-లు వంతున వెల్లింది ట్రాన్సిస్టర్ పొందండి:



ఆల్ వరల్డ్ స్టాండర్డ్ 70 ట్రాన్సిస్టర్, డబల్ స్పీకర్ 8 బాండ్, 7 ట్రాన్సిస్టర్లతో మిగిలినవి. ధర రు. 310/- లు ఇంగ్లీషులో మాత్రమే ఆర్డరు పంపండి

GLOBE AGENCIES
(V. A) P. B. 1153, DELHI.

EDUCATIONAL

ACCOUNT TEST ANDHRA PRADESH

For Special & Departmental Tests – Summaries & Previous Years Questions / Answers available.
Prospectus free. Apply to:
ACCOUNT TEST INSTITUTE,
Egmore, MADRAS-8.

తంతి తపాలాశాఖ

ఈ క్రింది పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ఆహ్వానిస్తే మరియు అర్హతగల కాంట్రాక్టర్లనుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్, (తంతి తపాలాశాఖ) హెచ్. నెం. 3-4-829 బరకత్‌పుర, హైదరాబాద్-27 (ఆం. ప్ర.) వారిచే 29.10.69 సాయంత్రము 3 గంటల వరకు కోరబడుచున్నవి.

1. ప్రొద్దుటూరులో టి. ఇ. బిల్డింగ్ నిర్మాణము. ఎస్టిమేషన్ మొత్తం రు. 60,289/- ఎర్నెస్టుమనీ రు. 1508/- టెండరు ఖరీదు (తిరిగి ఇవ్వబడదు.) రు. 5/-.

2. ప్రొద్దుటూరులో పోస్టాఫీసు బిల్డింగ్ ఎక్స్‌టెన్షన్, టెండరు పెట్టుటకు ఎస్టిమేషన్ మొత్తం రు. 44,184/-. ఎర్నెస్టు మనీ రు. 1105/- టెండరు ఖరీదు తిరిగి ఇవ్వబడనిది రు. 5/-.

3. ప్రొద్దుటూరులో పోస్టాఫీసు, సబ్ పోస్టుమాస్టర్ క్వార్టర్లు నిర్మాణము. యస్. హెచ్. ప్రొవైడ్ చేస్తూ త్రవారీ గోడ, గేటు తాపీ వారిచే కట్టిన దిమ్మలు మళ్ళీగిగి బిగించి యివ్వాలి. టెండర్లు పెట్టుటకు ఎస్టిమేషన్ మొత్తము రు. 4,041/-లు. ఎర్నెస్టు మనీ రు. 124/-టెండరు ఖరీదు రు. 2/-లు (తిరిగి ఇవ్వబడదు.)

4. ప్రొద్దుటూరులో పోస్టాఫీసు, సబ్ పోస్టుమాస్టర్ క్వార్టర్ల నిర్మాణము. యస్. హెచ్. ప్రొవైడ్ చేస్తూ సిమెంట్ కాంక్రీట్ రోడ్స్ వేయాలి. టెండర్లు పెట్టుటకు ఎస్టిమేషన్ మొత్తం రు. 4,445/-లు. ఎర్నెస్టు మనీ రు. 111/-. టెండరు ఖరీదు రు. 2/- (తిరిగి ఇవ్వబడదు).

టెండరు ఫారములు ఇప్పటికు అక్టోబరు తేదీ 28-10-1969 సాయంత్రం 3 గంటల వరకు. ఇతర వివరములకు 8-10-1969 మరియు, 15-10-1969 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp - 710 (422) /69

కేరళ శాసనసభనుండి కాంగ్రెస్ సభ్యుల వాకౌట్

తిరువనంతపురం, అక్టోబరు 8

ఆరోగ్యశాఖమంత్రి శ్రీ వెల్లింగ్టన్ అధికారస్థానంలో కూర్చున్నందుకు నిరసనగా నేడు కేరళ శాసనసభనుండి కేరళకాంగ్రెస్, కాంగ్రెసు సభ్యులు నేడు వాకౌట్ చేశారు.

అవినీతి ఆరోపణలపై విచారణ జరిపించాలని సభ తీర్మానం ఆమోదించిన తరువాత మంత్రిగా శ్రీ వెల్లింగ్టన్ మాట్లాడేందుకు అధ్యక్షుడాయన కాంగ్రెస్ సభ్యులు వారించారు.

తీర్మానం ఆమోదింపబడలేదని కార్మిక మంత్రి శ్రీ మత్తైముండన్ (కేరళ సోషలిస్టుపార్టీ) ఇతర మార్క్సిస్టు సభ్యులు కేకలు పెట్టారు.

ప్రతిపక్ష సభ్యులు తెలుపుచున్న అభ్యంతరాలను పేరుగా పరిగణించవచ్చునని, శ్రీ వెల్లింగ్టన్ మాట్లాడేందుకు అనుమతి యివ్వాలని డిప్యూటీ స్పీకర్ శ్రీ పాపర్ ఖాన్ అన్నాడు.

శ్రీ వెల్లింగ్టన్‌పై విచారణ జరపాలని తీర్మానం ఆమోదింపబడలేదని కార్మిక మంత్రి శ్రీ మత్తైముండన్ (కేరళ సోషలిస్టుపార్టీ) ఇతర మార్క్సిస్టు సభ్యులు కేకలు పెట్టారు.

ప్రతిపక్ష సభ్యులు తెలుపుచున్న అభ్యంతరాలను పేరుగా పరిగణించవచ్చునని, శ్రీ వెల్లింగ్టన్ మాట్లాడేందుకు అనుమతి యివ్వాలని డిప్యూటీ స్పీకర్ శ్రీ పాపర్ ఖాన్ అన్నాడు.

శ్రీ వెల్లింగ్టన్‌పై విచారణ జరపాలని తీర్మానం ఆమోదింపబడలేదని కార్మిక మంత్రి శ్రీ మత్తైముండన్ (కేరళ సోషలిస్టుపార్టీ) సభ్యులు శ్రీ ఎన్. కె. శేషన్ డిమాండ్ చేశారు.

సభలో జరిగిన అల్లరివల్ల మంత్రి ఏమి చెప్పారో తనకు వినపడలేదనీ, ఒక వేళ తీర్మానం ఆమోదింపబడలేదని మంత్రి చెప్పిన పక్షంలో అది సరికాదని డిప్యూటీ స్పీకర్ చెప్పాడు.

ఆంధులపట్ల అవగాహన

ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబరు 8

వికలాంగులు, గుడ్డివారి శక్తిసామర్థ్యాలను ఉత్పత్తి కార్యక్రమాలలో వినియోగించే విషయంలో సమాజపై జరిగిపోవాలని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు విజ్ఞప్తి చేశారు.

కేవలం జాలితోమాత్రమే కాకుండా, గట్టి అవగాహనతో పై సమస్యను సమాలోచించినప్పుడు మాత్రమే, మనసోదరులకు, సోదరీమణులకు సహాయం చెయ్యడంలో విజయం సాధించగలమని అంధుల ప్రపంచ సంక్షేమ సమితి నాల్గవ జనరల్ అసెంబ్లీని ప్రధాని ప్రారంభిస్తూ చెప్పారు.

ఏ సమస్యకైనా నిర్మాణయుతమైన పరిష్కారం కనుగొనేందుకు అంతర్జాతీయ సహకారం ప్రధానమైన విషయం అని ఆమె రికా అధ్యక్షులు రిచర్డ్ నిక్సన్ పంపిన సందేశంలో తెలిపారు.

12 రోజులపాటు జరిగే యీ సభలో 60 దేశాలకు ప్రాతినిధ్యం వహించే సుమారు 400 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. వీరిలో సుమారు వంద మంది గుడ్డివారు. విజ్ఞాన శాస్త్రయుగంలో "గ్రుడ్డివారు" అనడం సముచితంగా వుంటుందని ఇందిరాగాంధీ అన్నారు. ప్రపంచానికి విజ్ఞాన శాస్త్రాలు ఎంతో విజ్ఞానం అందజేయాయనీ, అందుచేత సోదర మానవులకు ఆ విజ్ఞానాన్ని వినియోగించి సహాయ పడవలసిన అవసరం ప్రతి ఒకరిపైన కలదని ప్రధాని అన్నారు. ఈ సందర్భంగా హెలెన్ కెల్లర్‌కు ఆమె నివాళి సంధించారు. విజ్ఞానం, నిర్దుష్టమైన శక్తి వుంటే, ప్రతి ఒక్క మానవుడు ఆమె వలెనే అద్భుతాలు సృష్టించగలదని హెలెన్ కెల్లర్ రుజువు చేశారు. ప్రజలను, సాంఘిక కార్యకర్తలను శాస్త్రీయ పద్ధతులలో విద్యావంతులను చేయాల్సిన ఆవశ్యకత కలదనీ, అప్పుడే గుడ్డివారి శక్తి సోపానాలను ఉత్పత్తి కార్యకలాపాలలో వినియోగించుకోడం సాధ్యమవుతుందని చెప్పారు.

మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవాల సందర్భంగా అంధుల ప్రపంచ సంక్షేమ సమితి తదుత్తర మహాసభలు యిక్కడ జరగడం సముచితంగా వుందని అంధుల జాతీయసంఘ అధ్యక్షులు శ్రీమతి క్వీనీ హెచ్. సి కెప్టెన్ మహాసభకు స్వాగతం చెబుతూ చెప్పారు.

చిత్తూరులో టీచర్ల ధర్నా

చిత్తూరు, అక్టోబరు 7

చిత్తూరులో 300 మంది ఉపాధ్యాయులు ఈ నెల 4 వ తేదీన, కొఠారి కమిషన్ పై సెమినార్ ఆమోదించిన వేతనాలను డిమాండ్ చేస్తూ ఆర్. డి. వో ఆఫీసుముందు ధర్నా చేశారు.

గమనిక

నిన్న మొదటిపేజీ మూడవ కాలంలో రాష్ట్రపతి శ్రీ గిరి హైదరాబాద్ చేరిక అన్న వార్త ప్రచురించడం జరిగింది. కానీ రాష్ట్రపతి నిన్న హైదరాబాద్ చేరలేదని శ్రీశైలం వెళ్ళారని గమనించ ప్రార్థన. పొరపాటును చింతిస్తున్నాం. సం॥

ప్రతిపక్షాలచే ఒరిస్సా శాసనసభ బహిష్కరణ

భువనేశ్వర్, అక్టోబరు 7

ఒరిస్సా ముఖ్యమంత్రి వైఖరిలో ఎట్టి మార్పు రాని పరిస్థితిగా అసెంబ్లీ కార్యకలాపాలలో పాల్గొనగూడదని రాష్ట్ర ప్రతిపక్షాలు ఈ రాత్రి నిర్ణయించాయి.

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు పార్టీ, యస్. యస్. పి, కాంగ్రెసు, పి. యస్. పి నాయకులు నేడిక్కడ రాత్రి సమావేశమయ్యారు. పి. యస్. పి. సభ్యుడు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై రేపు జరిగే చర్చలో గూడా పాల్గొనగూడదని ప్రతిపక్షాలు నిర్ణయించాయి.

విద్యార్థి సంఘ ప్రకటన

సాధించవలసిన లక్ష్యం నెరవేరే వరకూ, 45 రోజులనుండి చేస్తున్న ఆందోళనను విరమించేది లేదని నేడిక్కడ విద్యార్థి కార్యాచరణ సమితి ప్రకటించింది.

ప్రభుత్వానికి, తమకు మధ్య ఒప్పందాలు జరిగాయని వేరొక విద్యార్థిసమితి ప్రకటించడం. విద్యార్థుల లక్ష్యానికి వ్యతిరేకమని ఒక పత్రికా ప్రకటన చేస్తూ విద్యార్థి కార్యాచరణ సమితి ప్రకటించింది.

శాంతియుతంగా నాగిస్తున్న విద్యార్థుల సమ్మెను అణచివేయటానికి ప్రభుత్వం అవలంబిస్తున్న దుర్మార్గపు ఎత్తుమార్పు రాలేదని ఆ ప్రకటనలో ఆరోపించారు.

లేబరు ఆఫీసరుకు కార్మిక సంఘం మేనేజ్‌మెంట్ దఖలు కోర్టు ఆదేశం

బొంబాయి అక్టోబరు 7

షోలాపూర్‌లోని ఒక కార్మికసంఘం అంతర్గత తగాదాలను విచారించేందుకు బొంబాయి పారిశ్రామిక న్యాయ స్థానం ఒక నిర్వాహకుణ్ణి నియమించింది.

ఇది మన ట్రేడ్ యూనియన్ చరిత్రలోనే అపూర్వమైన ఆదేశం.

ప్రభుత్వ లేబరు ఆఫీసరు శ్రీ వి. వి జోషికి న్యాయ స్థానం ఈ ఆదేశమిచ్చింది.

రాష్ట్రీయ మిల్లు మజ్దూర్ సంఘ్ మేనేజ్‌మెంటును స్వాధీన పరచుకొని దానిని పని తీరుపై న్యాయస్థానానికి నివేదిక యివ్వాలని తెలిపింది

యూనియన్ తగాదాలకు సంబంధించి యూనియన్ కార్యవర్గ సభ్యుడుచేసిన పిటిషన్‌పై న్యాయస్థానం ఈ తర్జ తీసుకున్నది.

మాంట్రియల్‌కు సైన్యాల తరలింపు

పోలీసుల సమ్మెను పురస్కరించుకొని

మాంట్రియల్, అక్టోబరు 7

కెనడాలోని పెద్ద పట్టణం మాంట్రియల్‌లో శాంతిభద్రతల రక్షణకు నేటి రాత్రి సైన్యాన్ని పిలిపించారు.

పోలీసులు కొనసాగిస్తూన్న సమ్మె సందర్భంగా జరిగిన హింసా కార్యకలాపాలు ఇద్దరు మరణించడం, మరికొందరికి గాయాలు తగలడంతో సైన్యాన్ని పిలవడం జరిగింది. హింసాత్మకాల కారణంగా పైర్‌మెన్ సమ్మె ఉపసంహరించుకొని పనులలో చేరారు.

ఒక బస్సు డిపోలోనికి టాక్సీ డ్రైవర్లు జరిపిన ప్రదర్శనలో యిద్దరు వ్యక్తులను కాల్చి చంపారు. ఒక బస్సుకు నిప్పు పెట్టారు.

పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో సుమారు 10 బ్యాంకులలో దొంగతనాలు జరిగాయి. ఈ సందర్భంగా 10 మంది అరెస్టయ్యారు.

మాంట్రియల్‌కి సమీపంలోని లారెన్సు నది దక్షిణ తీరానగల సెయింట్ హ్యూబర్టుకు సైన్యాలు పంపబడనున్నట్లు సైనిక ప్రతినిధి తెలిపారు.

ఉన్నతస్థాయి సమావేశంలో పై నిర్ణయం చేసినట్లు ఆ ప్రతినిధి తెలిపారు.

వేతనం పెంపకానికై నగరంలోని 3700 మంది పోలీసులు సూటికి నూరుమంది సమ్మె జరుపుతున్నారు. ఫైర్‌మెన్ కూడా వీరితో బాటు సమ్మెలో పాల్గొన్నారు.

తూర్పు బెర్లిన్‌లో సైనిక ప్రదర్శన

తూర్పు బెర్లిన్, అక్టోబరు 7

తూర్పు జర్మనీ 20 వ జాతీయ దినోత్సవాల సందర్భంగా నేడు బెర్లిన్‌లో బ్రహ్మాండమయిన సైనిక ప్రదర్శన జరిగింది. ఇటీవల కాలంలో ఎన్నడూ కనీ వినీ ఎరుగని ఆయుధాలు, రాకెట్ ప్రయోగ వేదికలు, రాత్రెట్లు ఈ సందర్భంగా ప్రదర్శింపబడినాయి.

ఈ ప్రదర్శనలో ఇలా ఆయుధాలను ప్రదర్శించడం పట్ల పశ్చిమ జర్మనీలోని ఎత్తిమ దేశాల సైనికాధికారులు కలవరపడుతున్నారు. బెర్లిన్‌లో అటువంటి ఆయుధ ప్రదర్శన జరగడం గతంలో జరిగిన ఒప్పందాలకు విరుద్ధమని అన్నారు.

తూర్పుజర్మనీ కంటినే కొనసాగుతున్నదనే మాటలకు దీనివల్ల బలమవుతుందని అన్నారు.

తెనాలిలో రిక్షా డ్రైవర్ల నిరాహారదీక్ష

తెనాలి, అక్టోబరు 7

తెనాలి పట్టణ డి. ఎస్. పి., పట్టణ రిక్షా డ్రైవర్ల సంఘం అడిగిన అధికలైసెన్సులు ఇవ్వనిరాకరించినందుకు రిక్షా డ్రైవర్ల సంఘ కార్యదర్శి రాజారావు, రాజు, నిరసించారు. ఈ రోజు నుండి నిరాహారదీక్ష చేస్తున్నారు.

బంజరు సత్యాగ్రహోద్యమం

నూజివీడులో 90 మంది అరెస్టు

నిషేధాజ్ఞల ఖండిస్తూ శ్రీ దాసరి ప్రకటన

నూజివీడు, అక్టోబరు 7

బంజర్లకు పట్టాలు యివ్వాలని డిమాండ్‌చేస్తూ నేడు యిక్కడి తహసిల్ కార్యాలయంముందు పికెటింగ్ జరిపిన 90 మంది సత్యాగ్రహులను పోలీసులు అరెస్టు చేశారు.

ఈ పికెటింగ్‌లో జి.వి. రంగయ్యపేట గ్రామాలకు చెందినవారు వున్నారు.

సత్యాగ్రహోద్యమ శ్రీయుతులు తోలేటి రామలింగేశ్వరరావు, దర్శరాజు నాయకత్వం వహించారు.

శ్రీ దాసరి ఖండన

శాంతియుతంగా బంజర్లు ఆక్రమించుకొని సేద్యం చేసుకుంటున్న నూజివీడు తాలూకా గ్రామాలకు చెందిన వేలకొలది సాగుదార్లను అటంకపరచే నిమిత్తం 144 సెక్షన్‌ను అమలులో పెట్టినందుకు శ్రీ దాసరి నాగభూషణరావు తీవ్రంగా ఖండించారు.

ఈ నిషేధాజ్ఞలవల్ల ఎనిమిదివేల ఎకరాల భూమిని ఆక్రమించుకున్న దాదాపు 22 గ్రామాలకుచెందిన నాలుగువేలకుటుంబాల గుర్తింపు నాయని ఆయన అన్నాడు.

ఇందులో కొన్ని భూములు 1961 కి ముందుగా ఆక్రమించినవి కూడా వున్నాయి. ఉదాహరణగా రమణక్కపేట, నెక్కలం, ముక్కొల్లుపాడు, శోభనాపురం, మునుగూడు, అన్నవరం, కొర్లగుంట తదితర గ్రామాల్లో లాగడనే బంజర్ల ఆక్రమణ జరిగింది.

1968 వరకు ఇవి వి పాలనలో సమోదు చేసివున్నాయి. కొన్ని భూములు పూర్తిగా సాగుకు పనికిరావని శిస్తుదం జరిగింది. అందువల్ల నిషేధాజ్ఞలు నిరంతరం పూర్తిగా ఆక్రమణని శ్రీ దాసరి ఒక ప్రకటనలో వివరించారు.

1968 వరకు ఆక్రమించిన భూముల విషయం బంజరు సాగుదార్ల నాయకులతో జిల్లా కలెక్టరు, గుంటూరు ప్రాంత పారెస్టు కన్సర్వేటర్ ఈ నెల 4 వ తేదీన సంప్రదించారు జరిగాయి. మరునటి రోజే 144 వ సెక్షన్ విధించారు. దాన్యులైన అధికారులు వైఖరిని మేము అర్థం చేసుకోలేకపోయాం. బంజరు ఉద్యమాన్ని నిషేధాజ్ఞలు ఆణవలేవు. నిషేధాజ్ఞలు ఉపసంహరించుకోవాలి. అని ఆయన జిల్లా కలెక్టరును కోరాడు.

నిషేధాజ్ఞలను ఉల్లంఘించి కొత్త పాత ఆక్రమణలన్నింటినీ రక్షించుకోవలసిందిగా వేలకొలది బంజరు సాగుదార్లకు శ్రీ దాసరి పిలుపు యిచ్చారు.

అంతర్వేదిలో

తూర్పుగోదావరిజిల్లా రాజోలు తాలూకా అంతర్వేదిలో 550 ఎకరాల బంజరును పేదలు ఆక్రమించుకొని సాగును పూనుకున్నారు.

ఈ ఆక్రమణ కార్యక్రమానికి శ్రీ ఇ. దేవదానం, శ్రీ దంతులూరి జగన్నాథరాజు, శ్రీ భూపతి వెంకటనరసయ్య తదితరులు నాయకత్వం వహించారు.

బిల్లకుర్రులో

అమలాపురం తాలూకాలోని అర్థకాల్వ వద్దగల పి. డబ్లు. డి. హైవేకు చెందిన పనికిరాని భూమిని ఆక్రమించుకునేందుకు భూమి లేని నిరుపేదలైన బిల్లకుర్రు ప్రజలు నిర్ణయించారు.

ఈ నెల 6వ తేదీరాత్రి శ్రీ మోరంపూడి రామమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది.

తెనాలిలో

ఇండ్ల స్థలాలకు పట్టాలు యివ్వాలని, అడవి బంజర్లను పేదలకు పంచాలని నినాదాలు చేస్తూ వేమూరు గ్రామ వ్యవసాయ కార్మికులు 150 మంది నేడు తెనాలి ఆర్.డి.ఓ. ఆఫీసు ముందు సత్యాగ్రహం చేశారు.

సత్యాగ్రహోద్యమానికి గ్రామ సర్పంచ్ శ్రీ సజ్జా వీరరాఘవయ్య, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ కోగంటి వీరయ్య, షేక్ బడే సాహెబ్ నాయకత్వం వహించారు.

అరెస్టుచేసిన సత్యాగ్రహులను విడుదల చేయాలనీ, ఇల్లపల్లి జమీందారును లంక భూములనుండి తొలగించాలని బంకా ఇతర నినాదాలతో పూరేగింపు జరిపారు.

ప్రదర్శకుల తరపున ఆర్. డి. ఓ. కు మెమోరాండం యివ్వబడింది.

ఆర్. డి. ఓ. హామీ

ఇండ్ల స్థలాల ఆక్రమణదారులకు ఈనెల 8, 9 తేదీలలో ఎట్టాలిస్తానని, దొంకసాగుదార్లకు 30 వ తేదీలోగా పట్టాలు పూర్తి చేస్తానని సత్యాగ్రహులకు ఆర్. డి. ఓ హామీ యిచ్చారు.

రేపల్లెలో సమావేశం

గుంటూరుజిల్లా రేపల్లెలో తాలూకా కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, సానుభూతిపరులు బంజరుసాగుదార్ల సంయుక్త సమావేశం ఈనెల 6 వ తేదీన శ్రీ వి. గంగాధరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి 500 మంది హాజరైనారు.

గత యిరవై రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న బంజర్ల ఆక్రమణ ఉద్యమాన్ని శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి వివరించారు.

బంజరు సాగుదార్ల ఉద్యమం ఈ రాష్ట్రానికి సంబంధించిన మాత్రమేకాదనీ, కమ్యూనిస్టుపార్టీ ఈ ఉద్యమాన్ని బెంగాల్, ఉత్తర ప్రదేశ్, పంజాబు తదితరరాష్ట్రాలలో నడుపుతున్నదని రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్న ఉద్యమాన్ని జయప్రదం చేయాలనీ చిలువూరు, తుమ్మపూడి, రావులూరు, కవ శ్రీ అంజిరెడ్డి నాయకత్వాన జరుగుతుంది.

ఈ ఉద్యమాన్ని జయప్రదం చేయాలనీ అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రమౌళీశ్వరరావు ఉపన్యసించారు.

సమావేశం అనంతరం రాత్రి బహిరంగ సభ జరిగింది.

బంజరు ఆక్రమణ ప్రాంతాల్లో పర్యటనలు

గుంటూరు జిల్లాలో బంజరు ఆక్రమణ పోరాటాలు నాగుకున్న కేంద్రాలలో శ్రీయుతులు గుజ్జుల యల్లమందారెడ్డి, మందపాటి నాగిరెడ్డి, గంగాధరరావు ఈ నెల 6 వ తేదీ నుండి పర్యటన సాగించారు.

సత్తెనపల్లి, పిడుగురాళ్ళ, దాచేపల్లి, గురజాల మొదలైన కేంద్రాలలో పర్యటించారు.

సత్తెనపల్లి సబ్‌జైలులో వున్న 38 మంది బంజరుఆక్రమణదారులను పరామర్శించారు. ఈ సబ్‌జైలులో శ్రీ వి. కృష్ణానందు (జిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షుడు) ఇద్దరు స్త్రీలు, మగ్గురు పిల్లలు కూడా వున్నారు. ఆదుగురు వుండవలసిన గదిలో 30 మందిని పెట్టి చాలా ఇబ్బందులు పెడుతున్నారు.

గురజాల జైలులో స్థలం లేనందున కొంతకాలం విడుదలకొండి జైలుకు పంపారు. ఎప్పుడు ఇబ్బందులు పెట్టినప్పటికీ ఆక్రమణ దారుల ఉత్సాహం ఏ మాత్రం తగ్గలేదు.

నాయకుల పర్యటనవల్ల ఈ ప్రాంతంలో బంజరు ఆక్రమణ రాయలో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది.

అలచూరులో

వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు నందుకొని ఈనెల 7 వ తేదీన అలచూరు ప్రాంతంలోని వివిధ గ్రామాలకు చెందిన 300 మంది నేడు తహసిల్ కార్యాలయం ముందు ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనను శ్రీ బసుగు నారాయణమూర్తి, శ్రీ పేడిరెట్టి సత్తిరాజు, శ్రీ బత్తుల సత్యనారాయణ, శ్రీ కొరపాటి సూర్యనారాయణ, శ్రీ నవరపు సత్యం, శ్రీ మోరంపూడి వీరరాజు నాయకత్వం వహించారు.

జి. ఓ. అభ్యంతరంలేని భూములకు వెంటనే పట్టాలిస్తామని తహసిల్దారు హామీ యిచ్చారు.

దాగచేపల్లిలో

దాచేపల్లిలో సెప్టెంబరు 26 న రాత్రి 4 వేల మందితో గొప్ప బహిరంగసభ జరిగింది. అంతకుముందు శ్రీ బండ్ల అదాము అధ్యక్షతనజరిగినబంజరుఆక్రమణదార్ల సభకు 20 గ్రామాలనుండి 250 మంది ప్రతినిధులు వచ్చారు.

రేపల్లె తాలూకాలో

గుంటూరు జిల్లాలో పల్లపల్లి జమీందారు ఆక్రమించుకొన్న పోతురాజంక వ్యవసాయ కార్మిక ఆక్రమణ పోరాటాన్ని ముందుకు తీసుకుపోవాలనీ, దిండి ప్రాంతంలో గల 400 ఎకరాల బంజరు పేదలచే ఆక్రమింపజేయాలనీ రేపల్లె తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం నిర్ణయించింది.

రేపల్లె తాలూకా కమ్యూనిస్టు సమితిసమావేశం అక్టోబరు 6 వ తేదీ జరిగింది. సమావేశంలో శ్రీ గుజ్జుల యల్లమందారెడ్డి పాల్గొన్నారు.

మోళ్ళగుంటపాలెములోని బంజరు 800 ఎకరాలను వ్యవసాయ కార్మికులు ఆక్రమించు కార్యక్రమాన్ని రూపొందించడమైనది.

15 వ తేదీ తర్వాత రేపల్లె తాలూకా ఆఫీసు ముందు పెద్ద ఎత్తున పికెటింగ్‌కు నిర్ణయించడమైనది.

సత్యాగ్రహుల పరామర్శ

సత్తెనపల్లి తాలూకాలో పారెస్టు బంజరు ఆక్రమించగా అరెస్టు చేయబడి సత్తెనపల్లి సబ్-జైలులోవున్న పేదలను గురజాల సబ్జక్టు శ్రీ వాసిలా గోపాలకృష్ణయ్య పరామర్శించారు.

ఈ విధంగా పరామర్శించినవారిలో శ్రీయుతులు ఎల్లమందారెడ్డి, మందపాటి నాగిరెడ్డి, వల్లూరి గంగాధరరావు వున్నారు.

సత్తెనపల్లి జైలులోవున్న సత్యాగ్రహులు 4 వ తేదీన సమావేశమైనారు. ఈ సందర్భంలో శ్రీ బొడ్డు కృష్ణానందం ప్రసంగించారు.

తెనాలిలో 10 వ తేదీ సత్యాగ్రహం

తెనాలి ఆర్.డి.ఓ. కార్యాలయంముందు ఈనెల 10 తేదీన సత్యాగ్రహం జరుపాలని తెనాలి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యకర్తల సంయుక్త సమావేశం నిర్ణయించింది.

ఈ సమావేశం ఈనెల 5వ తేదీన తెనాలి పార్టీ ఆఫీసులో జరిగింది.

తాలూకాలో మామూలూరు, చెరువు ఆక్రమణదార్లు, దొంకసాగుదార్లు, ఇండ్ల స్థలాల ఆక్రమణదార్లు ఈ సత్యాగ్రహంలో పాల్గొనుటకు చూడాలని నిర్ణయించారు.

10 వ తేదీ సత్యాగ్రహంలో కలెపరు, చిలువూరు, తుమ్మపూడి, రావులూరు, కవ శ్రీ అంజిరెడ్డి నాయకత్వాన జరుగుతుంది.

సిరియాలో భారత విదేశీ వాణిజ్య మంత్రి

డమాస్కస్, అక్టోబరు 7

భారత్-సిరియా మధ్య కుదిరిన ఒప్పందంమీద సంతకం చేయటానికి భారత విదేశీ వాణిజ్యశాఖ మంత్రి శ్రీ భగత్ నేడు సిరియా రాజధాని చేరుకున్నారు. ఈయనతో పాటుగా నలుగురు సభ్యులతో కూడిన వాణిజ్య ప్రతినిధివర్గం యిక్కడకు వచ్చింది. ప్రధాని ఇందిరాగాంధీ నుంచి సిరియా అధ్యక్షునికి ఆయన సందేశం తెచ్చారు. రేపు సిరియా అధ్యక్షునితో భగత్ చర్చలు ప్రారంభిస్తారు.

ఈ నెలలో కోసిగిన్‌తో స్వరణ్‌సింగ్ చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 8

భారత రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఈ మాసంలో సోవియట్ పర్యటనకు వెళ్ళినపుడు భారత - సోవియట్ ద్వైపాక్షిక సంబంధాలను గురించి సోవియట్ ప్రధాని కోసిగిన్‌తో చర్చిస్తారు. భారతదేశ సైనిక అవసరాలను గురించి చర్చించడానికి శ్రీ స్వరణ్‌సింగ్ సోవియట్ వెళుతున్నారు.

శ్రీ స్వరణ్‌సింగ్‌కన్నా ముందుగానే పాకిస్తాన్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ సోవియట్ పర్యటన జరిపే అవకాశాలున్నాయి.

కేరళ భూ సంస్కరణల బిల్లుపై శాసనసభ చర్చ ప్రారంభం

తిరువనంతపురం, అక్టోబరు 7

భూ సంస్కరణం (సవరణ) బిల్లుపై నేడు కేరళ శాసన సభలో క్లాజువారీ చర్చ ప్రారంభమైంది.

నేడు రెండవక్లాజుపై నాలుగు గంటల పాటు జరిగిన చర్చలో క్లాజులో సగ భాగం కూడా పూర్తికాలేదు.

గద్వాలరాజా మరణం

హైదరాబాదు, అక్టోబరు 7

గద్వాల రాజా శ్రీకృష్ణదేవరాయపాలెగాడు ఉస్మానియా ఆస్పత్రిలో నేటి సాయంత్రం మరణించారు. ఆయనకు ఇద్దరు కుమారులు. ఒక కుమార్తె. భార్య ఉన్నారు. హైదరాబాద్ సంస్థానాన్ని విలీనంచేసిన సందర్భంలో ప్రముఖ్ర వహించారు. ఆయన వయస్సు 41 సంవత్సరాలు.

వాకాడులో సంస్కృత కళాశాలకు ప్రారంభోత్సవం

నెల్లూరు, అక్టోబరు 7

లక్ష రూపాయలతో నిర్మించబడ్డ శ్రీ వీరేశ్వర సంస్కృత, ఓరియంటల్ కళాశాల వాకాడులో విదుర నగరవద్ద శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు నిన్న సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

50 పడకలతో నిర్మించే ఒక హాస్పిటల్‌కు మాజీ భారత ప్రభుత్వ ఆరోగ్య డైరెక్టర్ శ్రీ కె. యస్. రావు శంకుస్థాపన చేశారు. ఈ హాస్పిటలుకు రెండున్నర లక్షల రూపాయల వ్యయం కాగలదు.

అనంతపూర్‌లో పార్వతీపురం అసెంబ్లీ సీటుపై మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలు దాడిచేసి సామానులు అన్నింటినీ నాశనం చేశారు.

బెంగాల్ జాతి కార్మిక విజయం

కలకత్తా, అక్టోబరు 8

నక్సలు బెంగాల్‌లో తాజా కార్మికులకు, యజమానులకు నేడు ఒక ఒప్పందం కుదిరిన ఫలితంగా గత 37 రోజులుగా 55 వేల మంది కార్మికులు చేస్తున్న సమ్మె నేడు విరమించబడింది.

రేపు జరగ

రాష్ట్ర వ్యాపితంగా గాంధీ శతజయంత్యుత్సవాలు

విజయవాడ, అక్టోబరు 3

జాతిపిత మహాత్మాగాంధీ శతజయంత్యుత్సవాలు భారీ ఎత్తున రాష్ట్రవ్యాపితంగా అక్టోబరు 2 వ తారీఖున జరిగినవి. ఈ సభలలో జాతిపితకు శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది.

తూర్పు గోదావరిజిల్లా సామర్లకోట సమితి కార్యాలయంవద్ద గాంధీ శతజయంతి ఉత్సవం వైభవోపేతంగా జరిగింది.

సమితి అధ్యక్షులు శ్రీ సత్యవాలు పోమరాజు కాంగ్రేసుల గ్రామంలో రెండు వేలమందికి అన్నదానం చేశారు.

పెడసనగల్లులో

కృష్ణాజిల్లా పెడసనగల్లులో గాంధీజయంతి సభ జరిగింది.

పొన్నూరులో

గుంటూరుజిల్లా పొన్నూరులో ప్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన గాంధీశతజయంతి సభ జరిగింది.

కృష్ణాజిల్లాలో

కృష్ణాజిల్లా కౌతరం గ్రామంలో గాంధీజీ శతజయంతి సభ జరిగింది. పంచాయతీ అధ్యక్షులు శ్రీ దాసరి సుబ్బారావు జాతీయపతాకం ఎగురవేశారు. వలపుపు ప్రముఖులు గాంధీజీ ఆశయాలపై ప్రసంగించారు.

తిరువూరు తాలూకా ఓటుకూరులో గాంధీ జయంతి అతిపేదుకగా జరిగింది.

శ్రీ కోటగిరి సత్యనారాయణరావు జాతీయ పతాకం ఎగుర వేశారు.

తిరువూరులో

కృష్ణా జిల్లా తిరువూరులో త్యాగరాజగాన కళాసమితి ఆధ్వర్యాన డాపూజీ శత జయంతి సభజరిగింది. శ్రీ పేటదావయ్య జెండా ఎగుర వేశారు. సాయంత్రం బహిరంగసభలో వలపుపు ప్రముఖులు పోస్టాఫీసు ఆవరణలో మరొక సభ జరిగింది

విజయవాడ కొత్తపేటలో

కొత్తపేటలో చిన్న మార్కెటువద్ద గాంధీ శతజయంతి సభ జరిగింది. శ్రీ కాకరవర్తి భావనారాయణశ్రేష్ఠి విగ్రహ విష్కరణ చేశారు. సభకు కవి పామర్రు శ్రీ కొన్నారావూరి సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

మచిలీపట్నం తాలూకా రమణక్కపేటలో గాంధీజీ శతజయంతి ఉత్సవం జరిగింది. సాయంత్రం బహిరంగసభ జరిగింది

తేలప్రోలులో

తేలప్రోలులో గాంధీజీ శతజయంతిసభ జరిగింది. ఈ సందర్భంగా గాంధీ విగ్రహ విష్కరణ జరిగింది.

గంపలగూడెం గ్రామంలో మహాత్మా గాంధీ శతజయంతి జరిగింది. స్కూలుపిల్లలు గాంధీ జీవితంపై నాటిక ప్రదర్శించారు

[illegible]లపాడులో

కృష్ణాజిల్లా నందిగామ తాలూకా వీరుల పాడులో గాంధీ శతజయంతిసభ వైభవోపేతంగా జరిగింది. వలపుపు వక్తలు గాంధీజీ ఆశయాలు వివరించారు.

మొవ్వ పంచాయతీ కార్యాలయంలోగాంధీ జయంతి వేడుకగా జరిగింది

పెదపూడి పెదపూడి పెదసనగల్లు అయినంపూడి శ్రీకాకళం గోగినేనిపాలెం వేములపల్లి, యార్లగడ్డ గ్రామాలలో గాంధీ శతజయంతి ఉత్సవ సభలు జరిగాయి.

చల్లపల్లిలో

కృష్ణాజిల్లా చల్లపల్లిలో గాంధీ జయంతి సందర్భంగా సాయంత్రం, ఊరేగింపు, బహిరంగసభ జరిగాయి. వలపుపు వక్తలు సభలో ప్రసంగించారు.

పెడన హరిజనవాడలో శత జయంతి సభ వేడుకగా జరిగింది.

భీమవరం తాలూకాలో

భీమవరం తాలూకా కుముదవల్లి గ్రామంలో శ్రీ యం. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన గాంధీజయంతి బహిరంగ సభలో శ్రీయుతులు సుబ్బారావు, భూపతి రత్నాలరామమూర్తి ప్రసంగించారు.

పాలకోడేరులో శ్రీ పాలకోడేటి సోమసుందరం అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు కె. నర్సరాజు, కొత్తపల్లి వెంకట్రాజు, కొత్తపల్లి సత్యనారాయణ రాజులు ప్రసంగించారు.

వెస్టెండు 30 వ తేదీన భీమవరం ఇన్కమ్‌పన్ను అధ్యాన్యాన శ్రీ పెండ్యాల విశ్వనాథం అధ్యక్షతన జరిగినసభలో శ్రీయుతులు యం. రామకృష్ణారెడ్డి, లవణం, హైదర్ మొహిద్దీన్ ప్రసంగించారు.

శ్రీ యల్లసరాజు వందన సమర్పణ చేశారు.

కోడుకొల్లు గ్రామంలో గాంధీజయంతి సందర్భంగా దీనులకు అన్నదానం, వస్త్ర దానం చేశారు.

గుంటూరు జిల్లాలో

గుంటూరుపట్టణ సాలుబొగాకు లోకు, చిల్లరవర్తకుల అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగినసభలో శ్రీయుతులు ఆమిలిసమ్యాళ్ళాను, వి. గురునారాయణ, యక్కల వెంకట రామారావులు ప్రసంగించారు.

వినుకొండలో మహిళామండలి ఆధ్వర్యాన జరిగిన సభలో శ్రీమతి సీతామహాలక్ష్మమ్మ, శ్రీమతి వి. లక్ష్మీదేవి ప్రసంగించారు.

నిర్మల దారిలకు ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రార్థన చేశారు.

వరుపూరు సమితిలో రాదాపు అన్ని గ్రామాలలో గాంధీ శతజయంతి జరిగింది.

పమచూడులో జరిగిన సభకు శ్రీ మద్దుపూరి నారాయణరావు అధ్యక్షత వహించగా శ్రీయుతులు కె. సూర్యనారాయణ, కొల్లా సుబ్బారావు, వి. యల్. యస్. మూర్తి ప్రసంగించారు.

నల్లూరుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత

సందర్భంగా స్థానిక గణపతి ఉత్సవ కమిటివారు వెలాది పేదలకు అన్నదానం చేశారు.

రాజోలు తాలూకా ముంగడంలో పరిషత్తు హైస్కూలులో గాంధీ శతజయంతి ఉత్సవ సభ వైభవంగా జరిగింది.

ఆంధ్రాకేసరి హైస్కూలులో జరిగిన గాంధీ శత జయంతి సభలో పలువురు వక్తలు ప్రసంగించారు.

పెద్దాపురం పట్టణంలో గాంధీ శత జయంతి ఉత్సవ సభ జరిగింది. నగరంలో పలుచోట్ల తెంగా ప్రతిష్ఠ జరిగింది. వలపుపు వక్తలు గాంధీజీ ఆశయాలను వివరించారు.

రామచంద్రపురం తాలూకా ఆలమూరులో గాంధీ శత జయంతి సభ జరిగింది.

అదివారపు పేటలో గాంధీ శత జయంతి సభ జరిగింది.

వలపుపు వక్తలు చీనేత సర్వేశపట్ల గాంధీజీ అభిప్రాయాలను వివరించి, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఖండించారు.

అమలాపురం తాలూకా ముమ్మిడివరంలో యువజన సంఘ ఆధ్వర్యాన గాంధీ జయంతి వైభవోపేతంగాజరిగింది. వలపుపు యువజన సంఘ కార్యకర్తలు ప్రసంగించారు.

చోడవరంలో

గాంధీజయంతి సందర్భంగా ఉదయం పతాకవందనం సాయంత్రం బహిరంగసభ జరిగాయి

పెనుగొండలో

పశ్చిమ తాలూకా పెనుగొండలో గాంధీ శతజయంతి సందర్భంగా 4000 మందికో బ్యాంకు చాయిదాలలో ఊరేగింపు జరిగింది. పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

నర్సాపురంలో

గాంధీ జయంతి సందర్భంగా నర్సాపురంలో ఊరేగింపు, పారిశుద్ధ్య కార్యక్రమం జరిగాయి. సాయంత్రం బహిరంగసభలో వలపుపు వక్తలు గాంధీజీ ఆశయాలపై ప్రసంగించారు.

నెల్లూరులో

నెల్లూరులో జరిగిన గాంధీజీ శతజయంతి సభకు పార్లమెంటు సభ్యులు శ్రీ దశరథ రామిరెడ్డి అధ్యక్షత వహించారు. సోవియట్ రాయబార కార్యాలయోద్యోగి విక్టర్ యూద్లా నావస్కీ, డాక్టర్ మదుసూదనశాస్త్రి తదితరులు ప్రసంగించారు.

సెప్టెంబరు 28 న కాలేజి విద్యార్థులకు ఇన్కమ్‌పన్ను జరిగిన పోటీలలోను, అక్టోబరు 2 న జరిగిన పోటీలలోను గెలిచిన వారికి బహుమతులు ఇచ్చారు.

కావలిలో

కావలిలో అది డాంబర సంఘం గాంధీజీ జయంతి జరిపి పెద్ద వూరేగింపు జరిపారు.

గూడూరులో బస్ స్టాండులో జరిగిన సభకు రోటరీ క్లబ్ ప్రసిడెంటు ఎన్. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. పెక్కు మంది ప్రసంగించారు.

పొదిలిలో జరిగిన సభకు బ్లాక్ డెవలెప్‌మెంట్ ఆఫీసరు సుందర రామయ్య అధ్యక్షత వహించారు.

వరదయ్యపాలెం జిల్లా పరిషత్ హైస్కూలులో సత్యవీరు సమితిగి. డి. పి. శ్రీ రహమాన్ అధ్యక్షతన సభ జరిగింది.

చిత్తూరుజిల్లా కాళహస్తిలో నికింద్రా దాసు ట్రైనింగ్ స్కూలులో గాంధీజయంతి జరిగింది. సెప్టెంబరు 30-అక్టోబరు 2 వరకు నగరంలో పెద్దఉత్సవాలు జరిగాయి. పెక్కు సభలు జరిగాయి

తిరువతిలో జరిగినసభకు శ్రీ డి.మునిరెడ్డి అధ్యక్షత వహించారు.

కడపజిల్లా పెద్దాపు సంతలో జరిగిన సభకు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ కొండయ్య అధ్యక్షత వహించారు.

బద్వేలు తాలూకాచేరువుపేట గ్రామంలో స్కూలు హెడ్మాస్టర్ ఆధ్వర్యాన సభ జరిగింది.

కర్నూలు జిల్లా పత్తికొండలో శ్రీశైలంలో మద్దికలలో, ఆనంతపురంజిల్లా పత్తికొండ గ్రామంలో, ఆదిలాబాద్‌జిల్లా కాగజ్‌నగర్‌లో, అర్గపూర్‌లో గాంధీజయంతి ఉత్సవాలు జరిగాయి.

కరీంనగర్ జిల్లా గిరిపిల్లలో కూడా గాంధీ జయంతి జరిగింది.

భీమవరం తా॥ వార్తలు

భూషణ కిరణావళి కావ్య ఆవిష్కరణ

భీమవరం, అక్టోబరు 7

భీమవరంలో శ్రీ రామరాజ భూషణ సాహిత్య పరిషత్తు దశార్థ వార్షికోత్సవం, తిరుపతి దేవస్థానం వైకుంఠ శ్రీ రంగ రాజ అధ్యక్షతన జరిగింది.

పుదవర్తి నారాయణదాచార్యులచే "భూషణ కిరణావళి" కావ్యం ఆవిష్కరింపబడినది ప్రజేక్ ప్రభుత్వం, సాహిత్య అకాడెమీలు, 3 వేలు కావ్యానికి ఇచ్చారు.

పరిషత్తువారి ద్వితీయ ముద్రణకి తిరుపతి దేవస్థానంద్వారా సహకారం ఇచ్చేలాచూస్తానని అధ్యక్షులు అన్నారు. పుదవర్తి నారాయణదాచార్యులను దుశ్శాలువ, సూటనదహార్లు ఇచ్చి సన్మానించారు.

పశుగణాభివృద్ధి కేంద్ర భవన ప్రారంభోత్సవం

భీమవరం తాలూకా ఉండి గ్రామంలో కీలక పశుగణాభివృద్ధి ఉప కేంద్ర భవనం. డా॥ కె. పట్టాభి రామమూర్తిచే ప్రారంభోత్సవం చేయబడింది.

ఈ సందర్భంలో జిల్లా వెటర్నరీ ఆఫీసర్ డా॥ టి. యస్. జోగిరాజు, సభకు అధ్యక్షత వహించారు.

భవన నిర్మాణ కమిటీ కార్యదర్శి శ్రీకానుపర్తి రాజు అప్పలరాజు, నివేదికను సమర్పించారు.

భవననిర్మాణ కమిటీ తరపున కె. వి. సత్యనారాయణ, శ్రీయుతులు పట్టాభి, జోగిరాజుగార్లకు సన్మానపత్రాలు సమర్పించారు.

ఆకివీడు పంచాయతీసమితి ప్రెసిడెంటు ఏ. వి. యల్. తిమ్మరాజు, కొత్తపల్లి వెంకట్రామరాజు, జోగయ్య, గొల్లరాజు సూర్యారావు,

విద్యుత్ కార్మికులకు అక్రమ నోటీసులు

భీమవరం విద్యుత్ కార్మికులకు అక్రమంగా నోటీసులు అరికారులచే జారీ చేయబడినాయి. విద్యుత్‌శాఖలో పనిచేసే శాశ్వతిక కార్మికులను పట్టణంలోనే నివాసముండాలనీ, ప్రత్యక్ష గ్రామాలనుండి వచ్చేవారిపై తగినచర్యలు తీసుకోబడతాయని నోటీసులు జారీచేశారు.

నమ్మనెంటు యస్.యం.ఆర్‌కు మాత్రం ఆతను పనిచేస్తున్న దూరంలో కాపరముంటున్నారని ఈ నోటీసులు ఇవ్వక పోవడంలో కొందరని స్థానిక అధికారులు విద్యుత్‌శాఖలోని శాశ్వతిక కార్మికులకు నోటీసులను ఇచ్చి పారిశ్రామిక అశాంతి పరిస్థితులను తప్పించి గందరగోళపర్చి కార్మికులను దీర్ఘకాలం ప్రోత్సహించవన్నట్లు తెలుస్తున్నది.

23 వ వార్డులో యువజన సంఘం స్థాపన

భీమవరం 23 వ వార్డులో యువజన సంఘం స్థాపించబడింది. 70 మంది యువజన సభ్యులతో సభ్యులుగా శ్రీకృష్ణ జరిగింది. అధ్యక్షులుగా మామిడిశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీసేంద్రరంగారావు, కార్యదర్శిగా శ్రీకొత్తాపల్లి సత్యనారాయణ సహాయ కార్యదర్శిగా శ్రీపల్లపోయిన వీరరాఘవులు, ట్రెజరర్‌గా శ్రీపల్లపోయిన పెద్దిరాజును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ఆకివీడు కమ్యూనిస్టుశాఖ సమావేశం

భీమవరం తాలూకా ఆకివీడు గ్రామంలో శ్రీ పుల్లయ్య అధ్యక్షతన కమ్యూనిస్టు సమావేశం జరిగింది.

క్రొత్తగా 9 మందిని పార్టీ సభ్యులుగా తీసుకున్నారు.

1 వతేదీనుండి వయోజన పాఠశాల నడుపుటకు నిర్ణయం తీసుకొన్నారు.

త్వరలో ప్రజాసేవాదళ్ శిక్షణాశిబిరాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఈ సమావేశంకు రాష్ట్రపార్టీ నాయకులు శ్రీ పంకు అప్పారావు హాజరై రాజకీయ రిపోర్టు ఇచ్చారు. శ్రీ పెన్మెత్స సుబ్బారాజు, శ్రీ పెన్మెత్స వెంకటసుబ్బరాజుగారు కూడా సమావేశానికి హాజరైనారు.

పాలకోడేరు గ్రామంలో కమ్యూనిస్టు, మార్క్సిస్టు శాఖ సంయుక్త సమావేశం

భీమవరంతాలూకా పాలకోడేరు గ్రామంలో కమ్యూనిస్టు మార్క్సిస్టు పార్టీ శాఖల సంయుక్తంగా సమావేశమైనాయి.

గొట్టుముక్కల వెంకట్రామరాజు, డాక్టర్ జోగి చిమిన్, మద్దుల మొహియుద్దీన్‌గార్ల అకాల మృతికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానం చేశారు.

కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సమావేశం

భీమవరం వర్తక సంఘ భవనంలో గత నెల 29 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సమావేశమైనవరం తాలూకా జనరల్‌బాడీ సమావేశం శ్రీకపిలి గంగిరెడ్డి అధ్యక్షతనజరిగింది.

సమావేశప్రారంభంలో తాలూకా సమితి కార్యదర్శి శ్రీ పెన్మెత్స వెంకట సుబ్బరాజు సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు.

రాష్ట్రపతి ఎన్నిక అనంతరం దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, జాతీయ సమితి తీర్మానాలను, రాష్ట్ర పార్టీ నాయకులు శ్రీ పంకు అప్పారావు వివరించారు.

పార్టీ నిర్మాణం, ప్రస్తుత రాజకీయాలు గూర్చి జిల్లాసమితి కార్యదర్శి శ్రీ పంకా సత్యనారాయణ రిపోర్టు ఇచ్చారు.

ఒక తీర్మానంలో భీమవరం తాలూకాలో బంజరుభూముల సమస్యను, భూస్వాములు, రెవిన్యూ ఆఫీసరుడు కలసి చేస్తున్న కుట్రలను ఖండించారు.

ఆకివీడు పంచాయతీ సమితి

ఆకివీడు పంచాయతీసమితి ప్రెసిడెంటు ఏ. వి. యల్. తిమ్మరాజు, కొత్తపల్లి వెంకట్రామరాజు, జోగయ్య, గొల్లరాజు సూర్యారావు,

విద్యుత్ కార్మికులకు అక్రమ నోటీసులు

భీమవరం విద్యుత్ కార్మికులకు అక్రమంగా నోటీసులు అరికారులచే జారీ చేయబడినాయి. విద్యుత్‌శాఖలో పనిచేసే శాశ్వతిక కార్మికులను పట్టణంలోనే నివాసముండాలనీ, ప్రత్యక్ష గ్రామాలనుండి వచ్చేవారిపై తగినచర్యలు తీసుకోబడతాయని నోటీసులు జారీచేశారు.

నమ్మనెంటు యస్.యం.ఆర్‌కు మాత్రం ఆతను పనిచేస్తున్న దూరంలో కాపరముంటున్నారని ఈ నోటీసులు ఇవ్వక పోవడంలో కొందరని స్థానిక అధికారులు విద్యుత్‌శాఖలోని శాశ్వతిక కార్మికులకు నోటీసులను ఇచ్చి పారిశ్రామిక అశాంతి పరిస్థితులను తప్పించి గందరగోళపర్చి కార్మికులను దీర్ఘకాలం ప్రోత్సహించవన్నట్లు తెలుస్తున్నది.

కొత్త చెరువుకు ప్రారంభోత్సవం పుళ్ళ గ్రామంలో

రాజమండ్రి అక్టోబరు 3

ఇక్కడికి 14 మైళ్ళదూరంలోగల దుర్గ గ్రామంలో 7000/- రూ ఖర్చుతో హరిజనుల నిమిత్తం త్రవ్విన చెరువును జిల్లా కలెక్టరు శ్రీ దూలోండయ్య గాంధీ శతజయంతి సందర్భంగా ప్రారంభించారు.

పొదిలితాలూకాలో దుర్భిక్ష పరిస్థితి

సహాయ చర్యలు ప్రారంభించాలని శ్రీ కాశిరెడ్డి విజ్ఞప్తి

పొదిలి, అక్టోబరు 3

నెల్లూరుజిల్లా పొదిలితాలూకాలో అప్పుడే తీవ్రమైన కరువుపరిస్థితులువీర్పడ్డాయి. అనావృష్టివలన పెట్టినపెట్లన్తా ఎండిపోతున్నవి. తురకు మంచినీటికొరత తీవ్రంగావుంది. కాన ప్రభుత్వం వెంటనే సహాయచర్యలు ప్రారంభించాలని జిల్లా రైతుసంఘాధ్యక్షులు శ్రీ కాశిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

పొదిలితాలూకాలో వజ్ర, జొన్న, వేరుశెనగ మొదలగువైన్లు ఎండిపోవటంతో పాటు నీటిఎద్దడిహూడా తీవ్రంగా యేర్పడటంతో జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ కాశిరెడ్డి తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ వీరాస్వామిరెడ్డి, పొదిలి తాలూకా గొల్లపట్టుకు యీ నెల 3 వ తేదీన వెళ్ళి విచారించారు. గ్రామంలోగల 17 బావులలో త్రవ్వుతూ బావులు నాలిగింటిలో నీరు లేదు.

జొన్నఎండి నేలపాలైంది. వేరుశెనగ పాడైపోతున్నది. బాగా వర్షాలున్న హస్తకార్లలో పైర్లు ఎండిపోవటం; ప్రజలు తిండిగింజల సంగతి యెలావున్నా నీటి సంగతేమిటని పెద్దగా ఆందోళన వెలిబుచ్చారు.

ఈ విషయాలన్నిటిని తహశీల్‌దారు దృష్టికి తేవటం జరిగింది.

తహశీల్‌దారు దృష్టికి తేవటం జరిగింది.

శ్రీ కాశిరెడ్డి వివరికల్లు, ఉప్పలపాడు గోగినేనిపాలెం గ్రామాలువెళ్ళి విచారించారు. వర్షాభావంవల్ల పైర్లు పూర్తిగా దెబ్బతిన్న విషయం కండ్లారా చూచారు.

తమ పర్యటనానంతరం శ్రీకాశిరెడ్డి, ఒక ప్రకటనలో ఇలా తెలిపారు.

పొదిలితాలూకాలో1965సంవత్సరంనుండి వర్షాభావంవల్ల దసుసగా కరువు యేర్పడింది. కాని యీ సంవత్సరం సకాలంలో వర్షం పడినందున తాలూకా అంతటా మెట్టమెట్ట వేశారు. కొన్ని చెరువుక్రింద పి పరిధంగా జన్సు పెట్టి దూరప్రాంతాలనుండి నారుతెచ్చి అరువ్యంగా నాటువేశారు. ఇప్పుడు చెరువులలో నీరు లేదు. కొన్నిచోట్ల పరిపైరు ఎండిపోతున్నది.

ఒంగోలు తాలూకా పరిధుల్లో వున్న ఉప్పలపాడు, గోగినేనిపాలెం మొదలు మార్కాపురం తాలూకా నానుకొని వున్న తర్లుపాడు వరకు పెట్టినజన్న, కొర్ర, వేరుశెనగ, ఆముదాలు పూర్తిగా దెబ్బతిన్నవి.

డిసెంబరులో కోతకు వచ్చే జొన్న ఎండిపోయింది. అ ఆరు మండలాలలో గొల్లగట్టు లాంటి గ్రామాలలో మున్నెన్నడూ లేనంత నీటి ఎద్దడి యేర్పడింది. పరిస్థితి రింత అధ్వాన్నంగా వుంటే ప్రభుత్వం బోరుగా తిన్న పనూళ్ళకు పూనుకున్నదందే కరువు ప్రాంతాలందే ప్రభుత్వ ఉదాసీనత పై బరి అర్థమవుతుంది.

కొబట్టి ప్రభుత్వం గత సంవత్సరంవలె కాక. నిర్లక్ష్యవైఖరి విడనాడి, వెంటనే యీ క్రింది కరువు నివారణ చర్యలకు పూనుకోవాలి.

వెంటనే భూమిశిస్తు అప్పులు వసూళ్ళను వాయిదావేయాలి. శిస్తు రెమిషన్ ప్రకటించాలి.

గొట్లగట్టులాంటి గ్రామాలలో రిగ్గుల ద్వారా నీటి ఇబ్బంది నివారణకు వెంటనే పూనుకోవాలి

ధనాలావం మనే నెపం పెట్టక, బ్యాంకులలో గల డబ్బును నాగార్జునసాగర్ కుడి కాలువలకు అప్పు పెట్టి, వెంటనే యీ తాలూకాలో కాలువ త్రవ్వకాలు ప్రారంభించాలి. కరువు నివారణ చూపాలి.

రైతులకు వ్యవసాయ కార్మికులకు తక్కావి, జీవనవృత్తి పనులు యివ్వాలి.

అక్టోబరు 15 నుండి 20 వరకు రైతు సంఘ విద్యాలయం మండపేటలో

రామచంద్రపురం, అక్టోబరు 3

తూర్పు గోదావరి జిల్లా రైతుసంఘం ఆధ్వర్యాన రైతువిద్యాలయం రామచంద్రపురంతాలూకా మండపేటలో అక్టోబరు 15 నుండి 20 వ తేదీవరకు జరుగుతుంది.

ఈ విద్యాలయానికి అధ్యాపకులుగా శ్రీ యుడుతు వై. వి. కృష్ణారావు, పిల్లలమర్రి వెంకటేశ్వరరావు, పూలసుబ్బయ్య, అయిల్ల రామచంద్రారెడ్డి, అల్లూరి వెంకట్రామరాజు, కొండలరావు వుంటారు.

విద్యార్థులుగా పాఠశాలలో పాల్గొనే కార్యకర్తలు తూర్పు జిల్లాల రైతు సంఘంవారి ద్వారా అక్టోబరు 10 వ తేదీ నాటికి ముందుగా తమ తమ పేర్లు తెలియజేయవలసి వుంది.

బియ్యం వర్తకుల ఆగడపు చర్యలు

వినుకొండలో

వినుకొండ, అక్టోబరు 7

గుంటూరుజిల్లా వినుకొండలో చౌకడిపోవర్తకులు సక్రమంగా రేషన్ యిచ్చుటలేదు. బియ్యంలో రాళ్ళు పాలు ఎక్కువగా వుంటున్నవి. స్టోర్‌కీపర్ బియ్యపు బస్తాలు మంచివి ఒకటి రెండు రోజులు మాత్రం యిచ్చి తరువాత స్టాకులేదని కొందరికి సన్నబియ్యపు దరకు దాన్యా మువకబియ్యం యిస్తున్నారు. అదేమని గ్రామస్తులడిగితే పై అధికారులకు చెప్పుకోండి నన్నేమిచేస్తారు అని మొరటుగా సమాధానం చెప్పుచున్నాడు. బస్తా బియ్యానికి ఒక రూపాయి వంతుల మామూలు యిస్తే గోదాములో బియ్యం స్టాకు బైటికి తీస్తాడు లేకపోతే లేదని ప్రజలను దబాయిస్తున్నాడు. కనక పై అధికారులు వెంటనే దర్యాప్తు తీసుకో వలెనని ప్రజలు కోరుచున్నారు.

పాతగన్నవరం సొసైటీ ఎన్నికలు

శ్రీ రామలింగరాజు వర్గం ఓటమి

అంబాజీపేట, అక్టోబరు 3

తూర్పు గోదావరిజిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఎన్నికల నుండి శ్రీరామస్వామి వర్గంపై విజయదుందుభి మ్రోగిస్తున్న రామలింగంరాజు వర్గానికి పాతగన్నవరం క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో శృంగభంగం తప్పలేదు. నాలాగడ్డికరిచినా శ్రీ రామస్వామి ముఠా చేతిలో ఓటమి పొందారు.

తూర్పు గోదావరిజిల్లా పాత గన్నవరం కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎన్నికలు గత నెల 28న జరిగాయి. జిల్లా కాంగ్రెసులోని రామస్వామి, శ్రీ రామలింగరాజు మధ్యనా సొసైటీని చేజిక్కించుకోవటానికి తీవ్రంగా తలపడ్డారు. సుమారు 600 మంది సభ్యత్వం. దాదాపు అన్ని యాయాయ యజ్ఞాలు జరిగినా ఈ సొసైటీని చేజిక్కించుకోవటానికి సుమారు 20 నేటా ఎన్నికల్లో ఇప్పటివరకు ప్రత్యక్ష పోటీయంగా తెలుస్తుంది

ఇటీవలే జరిగిన సర్పంచ్ ఎన్నికలలో శ్రీ రామలింగరాజు వర్గం విజయం సాధించగా క్రెడిట్ సొసైటీ ఎన్నికల్లో శ్రీ రామస్వామివర్గం తన అధికారాన్ని నిలబెట్టుకొన్నది ఎనుస్థానాలకుగాను ఇరువర్గాలనుండి మొత్తం 14 మంది రంగంలో నిలువగా శ్రీయుతులు అడ్డగర్ల బుల్లాయి, దూసర్లపాటి సుబ్బారావు, తోట సత్యనారాయణ, పి. సత్యనారాయణ, పి. సుబ్బారావు, పి. సత్యనారాయణ, పి. సత్యనారాయణ, పి. సత్యనారాయణ

విశాలాంధ్ర

1969 అక్టోబరు 9 గురువారం

మద్యనిషేధం రద్దు

నవంబరు 1 నుండి ఆంధ్రప్రాంతంలోకూడ మద్యనిషేధం రద్దవుతుంది. ఎన్నాళ్ళసుండో ఎదురుచూసిన ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఇప్పటికైనా తీసుకోవటం ముదావహం.

మద్యపానం ప్రజల ఆరోగ్యానికి హానికరమనే విషయంలో రెండు అభిప్రాయాలు లేవు. కాని చట్టరీత్యా నిషేధాన్ని ప్రజలపై రుద్దలేము అనేది ప్రస్తుతాంశం. గత ముప్పైఏండ్ల అనుభవమూ ఇదే రుజువు చేసింది.

దొంగ సారా బట్టీలు ఊరూరా, పేట పేటనా వెలిశాయి. కల్తీ సారా తాగడంతో అనేకులు ప్రజలు తమ ప్రాణాలనే పోగొట్టుకుంటున్నారు. ప్రభుత్వానికి ఆదాయం తగ్గింది. పోలీసు శాఖ, ప్రొహిబిషన్ శాఖ-అవినీతికి ఆలవాలం కావటానికి, మద్యనిషేధ చట్టం ఒక ప్రధాన కారణం.

తెలంగాణా ప్రాంతంలో లేని మద్యనిషేధం ఆంధ్రప్రాంతంలో మాత్రమే ఉండడంతో, రెండు ప్రాంతాల ఆదాయాలలోనూ ఏటా వ్యత్యాసం [illegible] ఏర్పడింది. తెలంగాణా మిగులు నిధులు, ఆంధ్రప్రాంతంలో [illegible]టుమనే వైపరీత్యం జరిగింది

ఇప్పుడీ నిర్ణయంద్వా[illegible] తెలంగాణాలో వస్తున్నట్లుగా, ఆంధ్ర ప్రాంతంలో సైతం సుమారు 17, 18 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా. ఈ విధంగా ప్రభుత్వ ఆదాయం పెరిగి, తెలంగాణా మిగులు నిధులతో ఏర్పడిన లోటును పూడ్చడం కూడా సాధ్యమౌతుంది.

ఒక్క ఆంధ్రలోనే కాదు. దేశమంతటా కూడా మద్యనిషేధం రద్దుచేయటం ఎంతో సముచితంగా ఉంటుంది.

గాంధీజీకి అమిత ప్రియమైన మద్యనిషేధాన్ని రద్దు చేయటమా అనే సంశయం కొంతమందిలో నేటికీ ఉంది.

గాంధీజీ మౌలిక లక్ష్యాలేవీ, ఆయా సందర్భాలలో ఆయన ప్రతిపాదించిన తాత్కాలిక సూచనలేవీ, అనే వ్యత్యాసాన్ని గమనించక, గుడ్డిగా ఆలోచించటంవల్ల ఏర్పడుతున్న గందరగోళ మిది.

గాంధీజీ మౌలిక లక్ష్యాలైన, పతిత జనోద్ధరణ, ఆర్థికాభ్యుదయంవంటి లక్ష్యాలకు ఆయన సూచించిన మద్యనిషేధం వంటి సూచనలకు వైరుధ్యం ఏర్పడినప్పుడు, మౌలికలక్ష్యాలకుప్రాధాన్యం ఇవ్వాలి. ఇతర అంశాలను త్రోసిపుచ్చాలి. అలా కాక అసలు లక్ష్యాలనువదలివేసి, ఏవో నిరర్థక కార్యక్రమాలకు అంటిపెట్టుకుని, కాంగ్రెసు ప్రజా నీకానికి ద్రోహం చేస్తున్నది. మద్యనిషేధం దేశమంతటా అమలు జరపాలంటూ గోవాలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు కమిటీ చేసిన తీర్మానం ఇలాంటిదే.

ఆ తీర్మానం ఎలా ఉన్నప్పటికీ, వాస్తవ పరిస్థితులవత్తిడికి లొంగి, ప్రతిపక్షాలు చాలాకాలంగా చేసిన ఆందోళనఫలించి ఆంధ్రలోని కాంగ్రెసు శాసన సభా పార్టీ ఏకగ్రీవంగా చేసిన సూచనలను పాటించి ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం చేయటం సంతోషించదగ్గవిషయం

కేంద్ర కాంగ్రెసు నాయకత్వం ఏవో ఇతరేతర కారణాలచే ప్రయోగించే ఒత్తిడికి లొంగక మద్యనిషేధం రద్దు నిర్ణయాన్ని ఆంధ్ర ప్రభుత్వం ఖచ్చితంగా అమలు జరపాలని కోరుతున్నాము.

పెద్దాపురంలో ఒకస్త్రీ ఆత్మహత్య

కిరసనాయిల్ పోసుకొని నిప్పంటించుకొన్న ఘటన

పెద్దాపురం, అక్టోబరు 8

పెద్దాపురం మున్సిఫ్‌లో చేనేత కార్మిక స్త్రీ శ్రీమతి దొరనమ్మవత్తి(18 సం॥) మగలు ఎది గంటలకు భర్త [illegible] లేని సమయంలో గత నెల 21 వ తేదీ శనివారం కిరసనాయిలుపోసుకొని నిప్పు పెట్టుకొన్నది. ఇదంగు పొరుగు వారు చూచి గమనించి అగ్నిని ఆర్పివేసినారు. అప్పటికే చాలా భాగం కాలిపోయినందున, తరలించారు. పోలీసువారు కేస నందాయితీ జరిపారు. అమెకు ఒక కుమార్తె పున్నది.

ఇళ్ళ స్థలాలకై అరుంధతీయుల విజ్ఞప్తి

పెద్దాపురం తాలూకా రాజమాలపల్లం శివాడి కొత్తూరు గ్రామ "అరుంధతీయులు" చాలా కాలంనుండి నివ్వ గుడిసెలలో-ఇరుకు బట్టుందాలు కాపురం ముంటున్నారు. ఇళ్ళ స్థలముల కొరకు వారికి నివాస యోగ్యమైన పర్యే నెం 415-గల భూమి యివ్వవలసిన నదిగా, జిల్లా కలక్టరుకు గత నెల 19 న పెద్దాపురం ఆహ్వానంకి వచ్చిన పుడు శ్రీమద్విజ్ఞప్తి చేసినారు. వెంటనే ఆజ్ఞ ఇచ్చుటకు యత్నాము. కలెక్టరు వెంటనే దర్శ తీసుకొంటామని చెప్పినారు. తదుపరి కలక్టరు పెద్దాపురం వచ్చినపుడు సమితికి తెలియజేసినట్లు తెలుస్తున్నది. సమితి వి డి. ఒ ప్రెసిడెంటు మెంబరు ఆ స్థలం సిఫారసుచేసి ప్రభుత్వంవారికి పంపించవలసి నందిగా అర్జీదారు కోరుతున్నారు.

రైతులకు అప్పులు మంజూరు

నర్సాపురం తాలూకాలో

నర్సాపురం, అక్టోబరు 8

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంతాలూకాలో ఈ నెల 3 వ తేదీ వరకు రైతులకు స్వావలంబన పథకంగా అప్పులు మంజూరు జేయుటకు రూపాయలు 2,07,500/- లు మంజూరు జేశారు.

మిగిలిన అప్పు దరఖాస్తులు పరిశీలించి త్వరలో అప్పులు మంజూరు జేయుటకు అధికారి వివరమిచ్చినారు.

నల్గొండజిల్లా అడ్డగూడూరులో

మంత్రి పురుషోత్తమరెడ్డి యత్నం బగ్గుంచేసి పేదలచే బంజరు ఆక్రమణ

ప్రస్తుతం రాష్ట్ర చిన్ననీటిపారుదల శాఖామాత్యులుగా వున్న బడా భూస్వామి శ్రీ పురుషోత్తమరెడ్డి, నల్గొండజిల్లా అడ్డగూడూరులో ఏక ఖండంగావున్న 580 ఎకరాల సారవంతమైన బంజరాయి భూమిని భూమిలేని ప్రజలకు వదలకుండా తమ సతీమణి పేర, తమ్ముళ్లపేర ఇతర ధనికరైతులపేర రికార్డులు సృష్టించి కబ్జా చేపట్టారు. అదే భూమిని తిరిగి వ్యవసాయ కార్మికులు పేద రైతులు ఆక్రమించారు.

నల్గొండజిల్లా నారి సిగ్రామంలో కూడా వ్యవసాయ కార్మికులు, భూమి లేని పేద ప్రజలు ఆక్రమించుకొని యిటువంటిభూమిలేకు. 1948 లో భూమి లేని ప్రజానీకం ఈ భూమి నంతా ఆక్రమించినది. కాని తదుపరి అనాటి విస్తీర్ణ వివరాలకూ ఈ భూస్వామికి భయపడి ఆ భూమిపైకి ఎవరూ వెళ్ళలేదు.

మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి భూములు లేని నిరుపేద ఎస్కిమోమూ కాదు. అయినకు అడ్డగూడూరులో 300 ఎకరాల భూమివుంది. అందులో మూగాణి 80 ఎకరాలు వుంటుంది. నూన్యాపేటతాలూకా మద్దిరాలలో కూడా 200 ఎకరాల భూమివుంది ఇంత పెద్ద భూస్వామే కాకుండా ఈయన గ్రామపంచాయతీబోర్డు అధ్యక్షులు. హెడ్క్వార్టరు పంచాయతీ అధ్యక్షులు, జిల్లాకాంగ్రెసు అధ్యక్షపదవులను కూడా అలంకరించారు.

తమ స్వంత భూములకన్నా అతి సారవంతమైన ఈ బంజరాయిని స్వాధీనం చేసేందుకు మహాభూస్వామి శ్రీరంగారావు, కొంతమంది ధనిక రైతులు వీరికి తోడయ్యారు.

వీరంతా కలిసి తమవద్దగల పంట పండని భూమిని బంజరాయికివదిలి బంజరాయిని తమ స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు పైరవీ చేశారు.

సర్వం స్వాహా

తన పలుకుబడితో శ్రీ పురుషోత్తమరెడ్డి జిల్లా అధికారులపై ఒత్తిడితెచ్చి బంజరాయి మార్పిడి చేసుకోవడమనే రెవిన్యూబోర్డుకు సిఫారసు చేయించారు. తమ సూరాతో కలిసి 580ఎకరాలబంజరాయిని ఆక్రమించారు తమ భూమిని బంజరాయికి వదులుచున్నట్లు రికార్డులలో మార్పిపెట్టారు. దానిని కూడా వదలకుండా స్వాధీనం చేస్తున్నారు.

వ్యవసాయ కార్మికులచే బంజరు ఆక్రమణ

ఇంతమందిని ఆక్రమించాల్సిందిగా కమ్యూనిస్టు పార్టీ యిచ్చిన పిలుపునందుకొని వ్యవసాయ కార్మికవర్గం, భూమిలేని ప్రజానీకం దాదాపు 300 మందిదాకా వచ్చి ఆక్రమించారు. అతని మూడు స్వాధీనం చేసుకున్న 580 ఎకరాల బంజరాయిని ఆక్రమించుకొనినమిత్తిగా నవ్వుకొన్నారు. పైన చాలా దాగా పస్తుతం రాష్ట్ర చిన్ననీటిపారుదల శాఖామాత్యులుగా వున్న బడా భూస్వామి శ్రీ పురుషోత్తమరెడ్డి, నల్గొండజిల్లా అడ్డగూడూరులో ఏక ఖండంగావున్న 580 ఎకరాల సారవంతమైన బంజరాయి భూమిని భూమిలేని ప్రజలకు వదలకుండా తమ సతీమణి పేర, తమ్ముళ్లపేర ఇతర ధనికరైతులపేర రికార్డులు సృష్టించి కబ్జా చేపట్టారు. అదే భూమిని తిరిగి వ్యవసాయ కార్మికులు పేద రైతులు ఆక్రమించారు.

జిల్లా అధికారులపై ఒత్తిడితెచ్చి బంజరాయి మార్పిడి చేసుకోవడమనే రెవిన్యూబోర్డుకు సిఫారసు చేయించారు. తమ సూరాతో కలిసి 580ఎకరాలబంజరాయిని ఆక్రమించారు తమ భూమిని బంజరాయికి వదులుచున్నట్లు రికార్డులలో మార్పిపెట్టారు. దానిని కూడా వదలకుండా స్వాధీనం చేస్తున్నారు.

వ్యవసాయ కార్మికులచే బంజరు ఆక్రమణ

వ్యవసాయ కార్మికులను లొంగదీసేందుకు ఎలాగూ మంత్రిగారు అగోచరులే వస్తారు. ఇంతలో విశాయకవితి వచ్చింది. తమ వర్గానికి చెందిన వ్యక్తియిబిపై రాళ్ళు రువ్వారనే నెపంతో గత సెప్టెంబరు 16 17 తేదీల్లో 72 మంది స్త్రీలను, 32 మంది పురుషులను రిజర్వు పోలీసులతో విపరీతంగా కొట్టించారు. ఈ సమయంలోనే భయపెట్టి భూములనుండి తొలగించాలని చూచారు కాని వ్యవసాయ కార్మికులు ఐక్యంగా వుండి పైరును రక్షించుకుంటున్నారు.

పట్టాలకై దరఖాస్తులు

బంధరాయికి పట్టాలు యివ్వవలసిందిగా ప్రజలు దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర, జిల్లా రైతు సంఘం వారు ముఖ్య మంత్రికి, రెవిన్యూ మంత్రి దృష్టికి తీసుకరావడించి. దానిపై గత నెల 4 వ తేదీన వచ్చిన కలెక్టరు ఆగ్రామానికి వచ్చి ప్రజలను కలుసుకుని, ఆమోదారు మూడు నుండి వాజ్యాలం తీసుకున్నారు. పైరునుకూడా చూచారు.

భూస్వామి పక్షంగా సచివాలయం ఉత్తర్వు

కలెక్టరు విచారణ జరిపి రిపోర్టు యివ్వాలని, రెవిన్యూ బోర్డు ఉత్తర్వు యిచ్చింది. మరో వైపు భూస్వాములకు రక్షణ కల్పించాల్సిందిగా రెవిన్యూ సెక్రటేరియట్ నుండి వచ్చిన కార్యదర్శి పేర ఒక ఉత్తర్వు వచ్చింది. భూస్వాములకు అనుకూలంగా అధికార స్థానంలో వని విముఖార్లో జరిగిపోతున్నది.

పైన చెప్పబడ్డట్టుండా రక్షణ యివ్వాలనీ, వెంటనే పట్టాలు పంపాలనీ, రిజర్వు క్యాంపును ఎత్తివేయాలని ప్రజలు డిమాండు చేస్తున్నారు.

రాజమండ్రి జైలు దుస్థితి

మహాశయా!

రాజమండ్రి సెంట్రల్ జైలులో ఖైదీల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. ఖైదీల గోసు వినేవుంటుందనే నమ్మకమే లేదు. ఖైదీలకు ఇబ్బంది చేస్తే పట్టించుకొనే పరిస్థితిలేదు. ఖైదీలకు ఇబ్బంది చేసేవారికి పడ్డుబిగి వున్నాడు.

గత కొన్నాళ్లుగా అనారోగ్యకారణాలవల్ల నేను ఏ ఉద్యమంలోను పాల్గొనుటలేదు.

అయినా నెల్లూరు పార్లమెంటుకు గత ఉపఎన్నికలో నాగిరెడ్డి నాయకత్వాన ఉన్న పార్టీ పక్షాలు ఆక్రమించారట. అది అసత్యం తీసుకొని స్థానిక పెత్తందార్లు లోగడ వాళ్ళ ఆక్రమాలను వ్యతిరేకించారనే కక్షతో నాకు సత్ప్రవర్తన లేదని వంకలు లేకపోయినా మోటార్లు సబ్సిడీ పెట్టడంతో చెప్పి నన్ను నక్సలైట్లుగా చిత్రించారు. దాపై నర్సాపురం మేజిస్ట్రేటు కోర్టులో, కలెక్టరు వారి కోర్టులో కేసులుపెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు.

ఆ భూములలో గానీ, ఆ ఉద్యమంలో గాని నాకు సంబంధంలేదు. నా మీద పెట్టిన ఈ ఆక్రమ కేసులను రద్దుచేయాలనికోరుతూ నాకు ఏ కమ్యూనిస్టుపార్టీతోనూ సంబంధం లేదని తెలియజేస్తున్నాను. ఇట్లు.

షేక్ ఫిరోజ్ హెచ్

మోటార్లు పంపాయతీ పెంపకం.

నన్ను నక్సలైట్‌గా చిత్రించి కోర్టుల చుట్టూ తిప్పటం అక్రమం

మహాశయా!

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురంతాలూకా మోటార్లు వాస్తవమైనదే నేను 1952 నుండి కమ్యూనిస్టుపార్టీ పక్షమున్నాను. అనేక సంవత్సరాలనుండి గ్రామకార్యకర్తగా. తాలూకాకమిటీ సభ్యుడిగా వున్నాను.

గత కొన్నాళ్లుగా అనారోగ్యకారణాలవల్ల నేను ఏ ఉద్యమంలోను పాల్గొనుటలేదు.

అయినా నెల్లూరు పార్లమెంటుకు గత ఉపఎన్నికలో నాగిరెడ్డి నాయకత్వాన ఉన్న పార్టీ పక్షాలు ఆక్రమించారట. అది అసత్యం తీసుకొని స్థానిక పెత్తందార్లు లోగడ వాళ్ళ ఆక్రమాలను వ్యతిరేకించారనే కక్షతో నాకు సత్ప్రవర్తన లేదని వంకలు లేకపోయినా మోటార్లు సబ్సిడీ పెట్టడంతో చెప్పి నన్ను నక్సలైట్లుగా చిత్రించారు. దాపై నర్సాపురం మేజిస్ట్రేటు కోర్టులో, కలెక్టరు వారి కోర్టులో కేసులుపెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు.

ఆ భూములలో గానీ, ఆ ఉద్యమంలో గాని నాకు సంబంధంలేదు. నా మీద పెట్టిన ఈ ఆక్రమ కేసులను రద్దుచేయాలనికోరుతూ నాకు ఏ కమ్యూనిస్టుపార్టీతోనూ సంబంధం లేదని తెలియజేస్తున్నాను. ఇట్లు.

షేక్ ఫిరోజ్ హెచ్

మోటార్లు పంపాయతీ పెంపకం.

బంజర్ల ఆక్రమణకు ఉధృత ఉద్యమం

ఆదిలాబాద్‌జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ నిర్ణయం

ఆదిలాబాద్, అక్టోబర్ 7

బంజర్ల ఆక్రమణకు ఉద్యమాన్ని సాగించుటకు ఆదిలాబాద్ జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యవర్గం కార్యాచరణ కమిటీని ఎన్నుకొన్నది. బంజరు పోరాటాన్ని ఉధృతం చేయాలని సమావేశం నిర్ణయించింది.

ఆదిలాబాద్‌జిల్లా, కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం బెల్లంపల్లిలో శ్రీ శంకర్రావు అధ్యక్షతన జరిగింది

మజ్జుమ్ మొహియుద్దీన్, సత్యనారాయణ రెడిగార్ల మరణం వల్ల తమ గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ తీర్మానించారు.

తదుపరి కార్యదర్శి శ్రీకె సుమారస్వామి జిల్లాపార్టీ, మరియు ప్రజాసంగాల నిర్మాణం గురించి రిపోర్టుచ్చారు. వర్షానంతరం పార్టీనిర్మాణాన్ని ఎట్టి వంతం చేయుటకు జిల్లానాయకత్వం సమిష్టగా, నిరంతరం కృషిచేయాలని నిర్ణయించవలసినది.

ఆసిఫాబాద్, నిర్మల్, లక్సెట్టిపేట తాలూకాల యువజన సదస్సు అక్టోబరు 23 వ తేదీనబెల్లంపల్లిలో జరుపుటకు అందుకు బెల్లంపల్లి పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఆతిథ్యం వహించాలని నిర్ణయించవలసినది.

బంజర్ల ఆక్రమణ ఉద్యమాన్ని నడుపుటకు ఈ క్రిందివారితో కార్యాచరణ కమిటీ ఎన్నుకోవటం జరిగింది. పి. రాజారెడ్డి (కార్యదర్శి) వహీదుద్దీన్, నందకిషోర్, ఎ దామోదరెడ్డి యల్. టి. రెడ్డి, యన్. రామి రెడ్డి నారాయణరావు. డాక్టరు ఇనాని, లక్ష్మీరాం, పి. నర్సయ్య, పి నారాయణ, యమ్. తిరుపతిరావు మరియూ జి మొండి సభ్యులుగా ఎన్నికైనారు.

జిల్లాలోని వివిధ తాలూకాల్లో దాదాపాలం నుండి తమస్వాధీనంలో వుంచుకొని వంటలు చేయిస్తున్న భూములనుండి పేద ప్రజలను, ఆదివాసీ ప్రజలను ఆక్రమణ, దౌష్ట్యంగా దేశములు చేయుదాన్ని. పంటలు ధ్వంసం చేయుదాన్ని. పారిపోవు అధికారులు పేద ప్రజలపై సాగిస్తున్న హింసాకాండను తీవ్రంగా ఖండిస్తూ, ఈ దేశములను, దమనకాండను వెంటనే ఆపాలని కోరుతూ తీర్మానించవలసినది.

పోరుమామిళ్ళలో పేదల అంగళ్ళు

ఏకీకేత గాంధీ విగ్రహం స్థాపించాలనే పేరుతో

పోరుమామిళ్ళ అక్టోబరు 8

కడపజిల్లా పోరుమామిళ్ళలో తాత్కాలిక బస్సు స్టాండులోని పూలు, పండ్లు, కూరగాయలు, అంగళ్ళ వరకు వెందిన విదుపేసలని అధికారులు పికివేశారు. గాంధీ శతజయంతి సందర్భంగా గాంధీ పార్కులోని పాతవిగ్రహాన్ని తొలగించి కొత్త విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్న సందర్భంగా పైపాకలు పికివేయించారు.

పోరుమామిళ్ల గ్రామంలో బస్ స్టాండు లేనందున గ్రామ కూడలి అయిన బండ్ల పెట్టెలో పై 60 కుటుంబాలకుచెందిన వండ్లు, పూలు, కూరగాయలు అమ్మేవారు, బంధువులు వీడీలంగళ్ళు. దార్వరుపావులు, పైరల్లు అందరూ తమ తమ వృత్తులను కోల్పోయి నానాబాధలు అనుభవిస్తున్నారు.

బస్‌స్టాండు, మార్కెట్టులేని మేజరు పంచాయితీ

8 వేల జనాభాకలిగిన ఈ గ్రామం మేజరు పంచాయితీ అయినప్పటికీ, బస్‌స్టాండు వేలం పాటలో ప్రతిసంవత్సరం 8 వేల రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ ఇంతవరకూ బస్‌స్టాండు లేనందువల్లనుప్రయాణీకులేగాక, బస్‌స్టాండులో వసిపాటలు చేసుకునేవారు. చిన్నతరహా అంగళ్ళవారు అనేకబాధలు అనుభవిస్తున్నారు.

రం గ్రామానికి ప్రతిదినం 30 బస్సులు వస్తూపోతున్నాయి. ప్రయాణీకులందరూ షెడ్డుగానీ లేక. బస్‌స్టాండు నిర్మించుకొను బస్ప్రభుత్వం డబ్బుకూడాకూడబెట్టింది. ఇన్ని సౌకర్యములు వున్నా యీ పంచాయితీ సభ్యుల్లో ఏకాభిప్రాయం లేకబస్‌స్టాండు నిర్మించటం లేదని తెలుస్తున్న.

ఇదేవిధంగా గ్రామంలోమార్కెట్ లేనందున ప్రత్యేకించిపూలు, వండ్లు, కూరగాయలు అంగళ్ళవాండ్లు, మాంసం, వ్యాపారులు అనేక అవస్థలు పడుచున్నారు. ప్రత్యేకించి మాంసం వ్యాపారస్తులు వట్టికగా హైవేపరోడ్డు పై నే అమ్ముచున్నారు.

కాబట్టి ప్రభుత్వమువారు కలుగజేసుకొని యీ గ్రామంలో బస్సు స్టాండు, పూలు గూరగాయలు మార్కెట్టు మాంసం వ్యాపారులకు కబేళాలు నిర్మించి యివ్వాలని, ప్రస్తుతం బండ్ల మెట్ల నుండి పికివేసినందున పాకల వారికి. బంధువు యంపూలకు వెంటనే తగిన స్థలాన్ని చూపించి, వారి ప్రకారం దాని చూపించాల్సి వుంది.

ఈ క్రింది విధంగా అన్నుల తహసీల్దారు మంజూరు లేకుండా.

8553 అప్లికేషన్లు రైతుల నుండి వచ్చాయి.

రూ. 2,07,500/- లు మంజూరు జేశారు.

మిగిలిన అప్పు దరఖాస్తుల్ని పరిశీలించి త్వరలో అప్పులు మంజూరు జేయుటకు ప్రభుత్వం అధికారులకు వివరమిచ్చారు.

ఎడ్లగారిపాడు గ్రామ వ్యవసాయ కార్మికుల సమావేశం

కందుకూరు, అక్టోబరు 8

కందుకూరు తాలూకా యెడ్లగూరిపాడు గ్రామ వ్యవసాయ కార్మికుల విస్తృత సమావేశము 1వ తేదీన శ్రీగద్దంపిల్లయ్య అధ్యక్షతన జరిగినది. సమావేశమునకు 200 మంది సభ్యులు హాజరైనారు.

ఈ సమావేశంలో తాలూకా వ్యవసాయ కార్మిక సంఘార్యక్షులు శ్రీ కూనంనేని రాములు కార్యదర్శి శ్రీ దారి కోటిలింగం పాల్గొన్నారు.

మూతన కార్యవర్గానికి అధ్యక్షులుగా గద్దం పిల్లయ్యని ఉపాధ్యక్షులుగా గిద్దం పెంచలయ్యని కార్యదర్శిగా ముప్పాళ్ల కృష్ణమూర్తిని సహాయ కార్యదర్శిగా తన మూలంకయ్యను కోశాధికారిగా శ్రీనేనూరి తలపమ్మను సభ్యులు ప్రతినిధులుగా కార్యవర్గసభ్యులుగా ఎన్నుకొనడం జరిగినది.

కొండపముద్రంలో

2 వ తేదీ రాత్రి కొండపముద్రం వ్యవసాయ కార్మికుల విస్తృత సమావేశం శ్రీ ఐంగా అంకయ్య అధ్యక్షతన జరిగినది. సమావేశమునకు 100 మంది సభ్యులు హాజరైనారు. ఈ సమావేశములో తాలూకా వ్యవసాయ కార్మిక సంఘార్యక్షులు శ్రీ కూనంనేని రాములు కార్యదర్శి దానకోటిలింగంపాల్గొన్నారు. శ్రీ రాములు బంజరుపోరాటం, పికెటింగు కార్యక్రమం మొదలగు విషయాలు 10 తేదీ జరుగనున్న 4వ దశం పికెటింగును గురించివివరించారు.

వేర్పాటు ధోరణులకు కాంగ్రెసు విధానాలే కారణం

కళ్యాణదుర్గం బహిరంగసభలో శ్రీ రాజశేఖర్‌రెడ్డి ప్రసంగం

కళ్యాణదుర్గం, అక్టోబరు 8

తెలంగాణాలో ఈనాడు వేర్పాటు శక్తుల విజృంభణకు కాంగ్రెసు అనుసరిస్తున్న స్వార్థపూరిత పదవీ వ్యామోహ విధానాలే కారణమని ఇచ్చట బహిరంగసభలో ప్రసంగిస్తూ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి అన్నారు.

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో గత నెల 28 వ తేదీ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బహిరంగ సభ జరిగింది. సభకు శ్రీ జి నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు.

సభాప్రాంగణంలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. యన్. కృష్ణ ప్రసంగించారు.

శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ప్రసంగిస్తూ బ్యాంకులు జాతీయం, కమ్యూనిస్టుపార్టీ నడిపిన పోరాటపరిణామాలను పేర్కొన్నారు.

తెలంగాణా సమస్య గురించి ప్రసంగిస్తూ శ్రీ రాజశేఖరరెడ్డి ఇలా అన్నారు.

తెలంగాణా ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను పట్టించుకోకుండా వున్నందువలనే ఈ పరిస్థితి ఏర్పడింది ఇప్పుడు మేల్కొని పోరాటాలు ప్రారంభిస్తున్నారు. దానిని ఇట్టి అలా విడిస్తే ఈ ప్రభుత్వానికి వెన్నులో బలైపోటు తగలనిదే ఏమీ చేసినట్టనిపించదు పేర్కొన్నారు.

తెలంగాణా ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను పట్టించుకోకుండా వున్నందువలనే ఈ పరిస్థితి ఏర్పడింది ఇప్పుడు మేల్కొని పోరాటాలు ప్రారంభిస్తున్నారు. దానిని ఇట్టి అలా విడిస్తే ఈ ప్రభుత్వానికి వెన్నులో బలైపోటు తగలనిదే ఏమీ చేసినట్టనిపించదు పేర్కొన్నారు.

అనంతరం జరిగిన సభలో సమావేశ స్పీకర్ శ్రీ తురుపి వెంకటేశ్వర్లు గాంధీ జీవితం మూర్తమే ముట్టలేదు.

ఈ విషయాలు యావత్తు పట్టణ ప్రజలకు తెలుపుటకు పట్టణ ఉపాధ్యాయ సంఘంవారు కరపత్రం ప్రచురించారు.

పరుచూరులో బంజరు పట్టాల ప్రదానం

పరుచూరు, అక్టోబరు 8

గాంధీజీ శతజయంతి ఉత్సవ సందర్భమున పరుచూరు పిల్లలకు ఉపయోగపడుతున్న పరుచూరు పట్టణ పరిధిలోని పట్టణ సమీపాన ఉన్న బంజరుభూమి పట్టాలు పంపిణీ చేయుటకు ఒక తీర్మానం పరిషత్తు యిచ్చింది. ఇప్పుడు మేల్కొని పోతంగాను ప్రాతిపదికను విధుల కేటాయించారు. దానిని ఇట్టి అలా విడిస్తే ఈ ప్రభుత్వానికి వెన్నులో బలైపోటు తగలనిదే ఏమీ చేసినట్టనిపించదు పేర్కొన్నారు.

తెలంగాణా సమస్య గురించి ప్రసంగిస్తూ శ్రీ రాజశేఖరరెడ్డి ఇలా అన్నారు.

తెలంగాణా ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను పట్టించుకోకుండా వున్నందువలనే ఈ పరిస్థితి ఏర్పడింది ఇప్పుడు మేల్కొని పోతంగాను ప్రాతిపదికను విధుల కేటాయించారు. దానిని ఇట్టి అలా విడిస్తే ఈ ప్రభుత్వానికి వెన్నులో బలైపోటు తగలనిదే ఏమీ చేసినట్టనిపించదు పేర్కొన్నారు.

రిలే నిరాహార దీక్షకు నిర్ణయం

నర్సాపురం మున్సిపల్ ఉపాధ్యాయులచే

నర్సాపురం, అక్టోబరు 8

ప్రతినెలా 1 వ తేదీన పూర్తిగా జీతాలు యివ్వాలనీ, 4 నెలల బకాయి జీతాలు వెంటనే యివ్వాలని ఈ కోర్కెల సాధనకు అక్టోబరు 14, 15 తేదీలలో నర్సాపురం మున్సిపల్ ఆఫీసుముందు "రిలే నిరాహారదీక్షలు" జరపాలని మున్సిపల్ ఉపాధ్యాయులు నిర్ణయించుకున్నారు.

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం పట్టణంలోని న్యూక్లియస్ 10593 మున్సిపాల్టీకు కొన్నది.

ఆదాయ వనరుల కొరత కారణంగా ఉపాధ్యాయులు జీతాలు సకాలంగా అందజేయలేకపోయారు. ఇదీకల ఈ దుస్థితి మరీ అధ్వాన్నంగా తయారైనది.

పెన్షనులు నెలాఖరునాటికి 4 నెలల జీతాలు బకాయి పెరిగింది దీనివల్ల అప్పులు పెరిగి తమ కుటుంబసభ్యులు పస్తుగిల్లి వండుకు వండుపాత్రలు సహితం అమ్ముకొని బతికి అప్పులోళ్ళ దినపత్రులతో రోజులు గడుపుకుంటున్నారు.

ఇదేకల తమ, కార్య, పూర్తిగా వస్తుబుటా పిల్లలకి ఉన్నతస్థితిలో న్నూలను వస్తూ కష్టపడి ఒక దీక్షను పడిపోయాం.

ఉపాధ్యాయులందరూ చూడలేక ఒక మున్సిపల్ కౌన్సిలర్ ఉ. కి వేలు వరకు అప్పులు ఇచ్చారు.

ఇప్పటికి మరి కొన్నిరోజులు ఆగితే అసలు దాదాపు సంభవించవచ్చునని ఆందోళన కరమైనదిగా ఉన్నది.

ఇదేకల నర్సాపురం మున్సిపాలిటీకి లీకర్ల జీతాలు బకాయి పెట్టుకు. 50 వేలు విడుదల చేసినట్టు ప్రభుత్వం ఆదేశించింది ఇంతవరకు ఆ డబ్బు రాలేదు నెల 1 కి సమానం రు 22 లు జీతాలని వుండగా ఆ డబ్బు వచ్చినప్పటికీ 2 నెలల జీతం మాత్రమే ముట్టలేదు.

ఈ విషయాలు యావత్తు పట్టణ ప్రజలకు తెలుపుటకు పట్టణ ఉపాధ్యాయ సంఘంవారు కరపత్రం ప్రచురించారు.

సభలు-సమావేశాలు

నెల్లూరు జిల్లా కందుకూరు తాలూకా మహిళా సంఘ విస్తృత సమావేశం ఈనెల 12 వ తేదీ కందుకూరులో జరుగుతుంది. ఉదయం 10 గంటలకు అందరూ హాజరు కావాలనిదానా తాలూకా మహిళాసంఘ అధ్యక్షురాలు శ్రీమతి కె. పద్మమ్మ కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ మోటారు ట్రాన్స్‌పోర్టు వర్కర్సు [illegible] విజయవాడ యూనియన్ ఆఫీసులో తేదీ జరుగుతుంది.

పరిచయం

శ్రీమతి ఆంగీ-బ్రూక్సు



శ్రద్ధాసక్తి తరలండి. స్వామాన్యవాదులు కూడా పాలనతో స్ఫూర్తిగొలిపిన ఆఫ్రికన్ ప్రజల్లో నేడు అనేక సంస్థానాలు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నారు. ఘనా, గినీ, మాలి, కెన్యా, టాంగానియా మొదలగు నీగ్రో రాజ్యాలల్లో నేడు పురుషులతో పాటు స్త్రీజనులూ వివిధ రంగాల్లో పురోగమిస్తున్నారు. అంతేగాక అంతర్జాతీయ రంగాల్లోనూ అందుకీర్తిని ఆర్జిస్తున్నారు. అట్టివారిలో లైబీరియా దేశానికి చెందిన శ్రీమతి ఆంగీ బ్రూక్సు అగ్రగణ్యురాలు (లైబీరియా రిపబ్లిక్ 1847 లో ఏర్పడింది. ఆఫ్రికా ఖండంలో ఏర్పడ్డ ప్రథమ స్వతంత్ర దేశం లైబీరియా) శ్రీమతి ఆంగీ బ్రూక్సు గత మాసంలో బర్మా రాజ్య సమితి అధ్యక్షురాలుగా ఎన్నుకోబడింది. ఒక మహిళ ఇంతటి మహోన్నతమైన పదవిని పొందడం ఆశ్చర్యకరమైన విషయం. ఇంతవరకూ ఐ. రా. స. అధ్యక్ష పదవికి ఇద్దరు మహిళలు మాత్రమే ఎన్నుకో బడ్డారు. వారిలో మొదటి వారు భారత దేశానికి చెందిన శ్రీమతి విజయలక్ష్మి పండిట్, రెండవ వారు శ్రీమతి ఆంగీబ్రూక్సు.

శ్రీమతి ఆంగీబ్రూక్సు లైబీరియా దేశానికి చెందిన ప్రముఖ న్యాయ శాస్త్రజ్ఞుడు ఆంతేగాక రాజకీయ రంగంలో అందెవేసిన చేయి. ఆఫ్రికన్ ప్రజా స్

సరిహద్దు వివాదాలపై చర్చలకు సోవియట్ - చైనాల నిర్ణయం

నవచైనా వార్తాసంస్థ వెల్లడి

పెకింగ్, అక్టోబరు 7

సరిహద్దు వివాదాలను శాంతియుత పద్ధతులద్వారా పరిష్కరించుకొనేందుకు సంప్రదింపులు ప్రారంభించాలని చైనా - సోవియట్ యూనియన్‌లు నిశ్చయించాయని నవ చైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఈ సంప్రదింపులు సోవియట్-చైనాలమధ్యగలసిద్ధాంత పరమైన విభేదాలను సమాధానపరచలేవని, అయితే గతవారం చౌ-ఎన్-లై ప్రకటించిన ఐదు శాంతియుత సహజీవన సూత్రాల ప్రాతిపదికపై సాధారణ ప్రభుత్వ సంబంధాల పరిరక్షణకు దోహదం చేస్తాయని ఆ ప్రకటన తెలిపింది.

సరిహద్దు సమస్యపై యుద్ధానికి తలపడి కలసిన వారణమేదీ చైనా - సోవియట్ యూనియన్‌కు లేదని చైనాప్రభుత్వ ప్రకటన తెలియజేసింది.

చైనా - సోవియట్ యూనియన్ సరిహద్దు సమస్య ఇరుదేశాల ప్రజలకు తీవ్ర ఆందోళనకరమైన సమస్య మాత్రమేగాక, ప్రపంచ ప్రజలకు కూడా ఆందోళనకరమైనదని ఆ ప్రకటన తెలిపింది.

ప్రస్తుతం వున్న ఒడంబడికల ప్రాతిపదికగా చైనా - సోవియట్ సరిహద్దు వివాదాలు పరిష్కరించుకోవాలని, అంతవరకు సరిహద్దుల యథాస్థితిని కొనసాగిస్తూ పాయింట్ పూర్వణలను వివారించాలని చైనా కోరుకుంటున్నదని పేర్కొన్నది.

ప్రస్తుతం వున్న సరిహద్దు ఒడంబడికలు అసమానమైనవని, రష్యా, చైనాలలో ప్రజా ప్రభుత్వాలు లేని రోజుల్లో అంటే 19 వ శతాబ్దం ద్వితీయ అర్ధభాగంలోను, 21 వ శతాబ్దం ప్రారంభంలోను సామ్రాజ్యవాద దురాక్రమణ ప్రభుత్వం చైనాపై రుద్దినవని ఆ వార్తాసంస్థ ప్రకటన పేర్కొన్నది.

చైనా - సోవియట్ సరిహద్దు వెంటగల వివాదాస్పద ప్రాంతాలన్నిటినుండి ఇరు దేశాలు సాయుధ బలగాలు ఉపసంహరించవలసి లేదా ప్రవేశించకుండా వుండాలని సోవియట్ ప్రధాని అలెక్సి కొసిగిన్, చైనా ప్రధాని చౌ. ఎన్ లైల మధ్య సెప్టెంబరు 11 న జరిగిన సంభాషణలో చైనా ప్రతిపాదించిందని ఆ ప్రకటన వెల్లడించింది.

ఎటువంటి బెదిరింపులకు స్థానం లేకుండా సంప్రదింపులు జరుపడానికి అది అవకాశమిస్తుంది, సరిహద్దులో యథాతథ స్థితిని పరిరక్షించేందుకు ఒక ఒప్పందానికి రావడానికి ఉభయులూ ఉద్యోగించిన ఉద్యమాలను కూడా చైనా ప్రతిపాదించిందని. ఈ ప్రతిపాదనలను తిరిగి సెప్టెంబరు 18 న, అక్టోబరులోను సోవియట్ ప్రభుత్వానికి వ్రాసిన లేఖల్లో వివరించిందని ఆ వార్తా సంస్థ తెలిపింది.

4500 మైళ్ళ పొడవున గల సరిహద్దు వెంట ఉద్రిక్తత పెరుగుదలకు సోవియట్ యూనియన్‌ను చైనా నిందించింది అసమాన ఒడంబడికల ద్వారా జారిస్టు ప్రభుత్వం ఆక్రమించుకున్న భూభాగం తిరిగి రావాలని తామెన్నడూ కోరలేదని పేర్కొన్నది.

పెకింగ్ రేడియో ప్రకటన

హాంగ్‌కాంగ్, అక్టోబరు 7

ఇరుదేశాల మధ్యగల సరిహద్దు వివాదాల పరిష్కారానికి సోవియట్ యూనియన్‌తో చర్చలను చైనా ప్రతిపాదించిందని పెకింగ్ రేడియో నేడు తెలియజేసింది

చైనా ప్రజా రిపబ్లిక్ విదేశాల కార్యదర్శి ఒక ప్రకటనలో ఈ ప్రతిపాదన చేయబడిందని రేడియో వెల్లడించింది.

చైనా - సోవియట్ సరిహద్దు వివాదాలు శాంతియుత పద్ధతుల ద్వారా పరిష్కరించుకోవాలని ఆ ప్రకటన పేర్కొన్నది.

ఈ చర్చలు డిప్యూటీ విదేశాంగ మంత్రుల స్థాయిలో పెకింగ్‌లో జరుగుతాయి. సమావేశం తేదీ గురించి ఇంకా చర్చలు జరుగుతున్నవి అని ఆ ప్రకటన తెలియజేసింది

వివిధ సమస్యలపై భారత్-జపాన్‌ల చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 7

వియత్నాం పరిస్థితి పి, అగ్నేయాసియాలో శాంతి స్థాపనకుగల అవకాశాలను గురించి భారత జపాన్ దేశాల అధికార స్థాయిలో నేడు జరిగినచర్చలలో సమీక్షించినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

ఇరు దేశాల అధికారుల 5 వ సంప్రదింపుల సమావేశంలో పాల్గొన్న జపాన్ ప్రతినిధివర్గానికి జపాన్ విదేశ వ్యవహారాల డిప్యూటీ సహాయమంత్రి షినాసాకోజిన్ నాయకత్వం వహించారు.

ఆసియాలో సోవియట్ యూనియన్, అమెరికా అనుసరిస్తున్న విధానాలవల్ల ఏర్పడుతున్న పరిస్థితులను సుదీర్ఘంగా దృష్టిలో వుంచుకొని అంతర్జాతీయ పరిస్థితిని గురించి ఇరుదేశాలు సాధారణ చర్చలు జరిపాయి.

సోవియట్ యూనియన్ ఇటీవల ప్రతిపాదించిన ఆసియా సమిష్టి భద్రతాఒప్పందాన్ని గురించి ఇరుదేశాల అధికారులు చర్చించినట్లు తెలుస్తున్నది.

నేడు జరిగిన సమావేశంలో రాజకీయ పరమైన విషయాలపై ముఖ్యంగా చర్చలు జరిగినప్పటికీ, రేపు జరుగనున్న సమావేశంలో ఆర్థిక సహకారం, వాణిజ్యం రెండు దేశాలకు సంబంధించిన అనేక సమస్యల గురించి చర్చింపవచ్చునని తెలుస్తున్నది.

భారత అంతర్జాతీయ వార్తా సంస్థ ఏర్పాటు

పరిశీలనలో వున్నట్లు మంత్రి సిన్హా వెలడి

న్యూఢిల్లీ, అక్టోబరు 7

భారత్ అంతర్జాతీయ వార్తా సంస్థను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను రేడియో సమాచార మంత్రిత్వశాఖ పరిశీలిస్తుంది.

కేంద్ర రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నేడిక్కడ విలేకరుల సమావేశంలో పై విషయాన్ని తెలియజేశారు.

సరియైన వార్తలను సకాలంలో ఆఫ్రికా, ఆసియాదేశాలనుండి పొందటానికి, ఆయా దేశాలలో భారతదేశంనుండి వార్తలను వ్యాపింపజేయటానికి యిలాంటి వార్తాసంస్థను ఏర్పాటుచేయవలసిన అవసరాన్ని గురించి వీలులేదని సమాధానమిచ్చారు. సమస్య కొంతకాలంనుండి పరిశీలించడంజరుగుతున్నదని చెప్పారు.

ఢిల్లీకి ఈజిప్టు ప్రభుత్వ ప్రతినిధి

రాబట్ సంఘటనపై తమ వైఖరి వివరణకు

న్యూఢిల్లీ, అక్టోబరు 7

రాబట్ కిందగ్ర నగరలో జరిగిన సంఘటనలపై తమ దేశ వైఖరిని భారత ప్రభుత్వానికి వివరించేందుకు తక్షణం ఢిల్లీ వెళ్ళవలసిందిగా సీనియర్ కాబినెట్ మంత్రిని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు కమాల్ అద్దిన్ నాజ్ ఆదేశించినట్లు ఇక్కడి అధికారికార్యాలు తెలియచేస్తున్నవి.

ఐక్య అరబ్ రిపబ్లిక్ యొక్క సంపీ భావాన్ని, తోడ్పాటును అందిస్తామని భారత దేశానికి హామీ యివ్వవలసిందిగా నాజ్ ఆ మంత్రిని ఆదేశించారని ఆ వర్గాలు తెలిపాయి.

గత మాసంలో భారత దేశం సందర్శించిన కార్మికమంత్రి కమాల్-ఎల్-దిన్ రిఫాట్ రేపు ఇక్కడికి రాగలరని భావించబడుతున్నది, ఆయనతోపాటు విదేశాంగ మంత్రిత్వశాఖ సీనియర్ అధికారులు ముగ్గురు వుంటారు.

రాబట్ నగరలో జరిగిన సంఘటనల వల్ల తన విచారాన్ని ఐక్యఅరబ్‌రిపబ్లిక్ ఇదివరకే భారతదేశానికి తెలియజేసింది. రాబట్ నగరంనుండి భారతదేశాన్ని మినహాయించినందుకు విరసనగా అన్వర్-ఎల్-సద్దాత్ నాయకత్వంలో కల్యాణగల ఐక్యఅరబ్‌రిపబ్లిక్ ప్రతినిధి వర్గం ఆ నగరం తుది సమావేశానికి హాజరు కాలేదు అందేశాక నగర ముగియక మునుపే రాబట్ నుండి వెళ్ళిపోయింది. ఈ విషయాన్ని భారత ప్రభుత్వానికి తెలియజేశారు.

ప్రత్యేక తెలంగాణా వుద్యమం

డా. చెన్నారెడ్డి ప్రకటన

హైద్రాబాద్, అక్టోబరు 7

అక్టోబరు 10 నజరిగే సామూహిక సత్యాగ్రహం తదుపరి ప్రత్యేక తెలంగాణా వుద్యమాన్ని ఉధృతంచేయడం జరుగుతుందని తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు డాక్టర్ యం. చెన్నారెడ్డి నేడు ప్రకటించారు.

అక్టోబరు 10 తరువాత ప్రజా సమితి కార్యావరణ సంఘం, పరిస్థితిని సమీక్షించి భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయిస్తుందని ఆయన.

అభివృద్ధి నత్రకాలకు నిధులను సమకూర్చు కొనేనిమిత్తం ఆంధ్రప్రాంతంలో మద్యపాన నిషేధాన్ని తొలగించాలని ప్రతిపక్ష నాయకులు ప్రతి సంవత్సరం డిమాండ్ చేస్తున్నారు.

మద్యనిషేధం విషయంలో గోపాల్ ఎ. పి. సి. సి తీర్మానాన్ని అమలు జరపవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప కాంగ్రెస్ ముఖ్యమంత్రులకు ఆదేశమిచ్చారు. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధాన్ని రద్దుచేసే తన కార్యక్రమంతో ముందుకు వెళుతున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చిందని యు ఎన్. ఐ. కథనం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్యనిషేధాన్ని రద్దు చేయబోవడంపట్ల తీవ్ర అసమ్మతిని తెలుపుతూ అఖిలభారత మద్యనిషేధ మండలి అధ్యక్షులు డాక్టర్ యస్‌పి లాసయ్యార్ శ్రీ నిజలింగప్పకు లేఖ వ్రాసిన వర్తమానం అయన పై ఉత్తర్వులిచ్చారు.

ఈ సమస్యను పరిష్కరించడానికి త్వరలో కాంగ్రెస్ ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నానని శ్రీనిజలింగప్ప తనటెలిగ్రాంలో ముఖ్యమంత్రులకు తెలిపారు.

అయితే కాంగ్రెస్ అధ్యక్షుని టెలిగ్రాఫ్ ఆదేశం. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు చాలా ఆలస్యంగా వచ్చిందని "అభిజ్ఞ"వర్గాలు తెలిపాయి. ఆంధ్రప్రాంతంలోని 11 జిల్లాలలో మద్యనిషేధం రద్దుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి అయినాయని, గెజిట్ ప్రకటనకుగాను ఆయా జిల్లాల కలెక్టర్‌లకు ఆదేశాలివ్వడం ఇప్పటికే జరిగిందని చెప్పబడింది.

దశకవారీ పద్ధతిలో ఏడు సంవత్సరాలలో పూర్తిగామద్యనిషేధాన్ని సాధించాలన్న గోపాల్ ఎ. ఐ. సి. సి. తీర్మానాన్ని అమలు జరపవలసిందిగా కాంగ్రెస్ ముఖ్యమంత్రులకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు వ్రాయవలసిందిగా డాక్టర్ యస్‌పి లాసయ్యార్ శ్రీ నిజలింగప్పను కోరారు.

ఈవిషయాన్ని ఏప్రిల్ 6 న జరిగిన కాంగ్రెసు కార్యవర్గసమావేశంలో చర్చించవలసింది అయితే అ సమావేశానికి శ్రీమురార్జీదేశాయ్ హాజరుకానందున చర్చించలేదు

భారత్ - అమెరికాల ద్విపక్ష చర్చలు

వాషింగ్‌టన్‌లో అక్టోబరు 16 నుండి ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 7

అంతర్జాతీయ పరిస్థితి, ఇరుదేశాలు ఆసక్తిదాయకమైన విషయాలపై భారత్, అమెరికా దేశాలమధ్య సాంవత్సరిక ద్విపక్ష చర్చలు అక్టోబరు 16, 17 తేదీలలో వాషింగ్‌టన్‌లో జరుగుతాయి

ఇలాంటి సమావేశం జరగటం ఇది రెండవసారి మొదటిసారి 1968 లో న్యూఢిల్లీలో ఇలాంటి చర్చలు జరిగాయి. చర్చలలో పాల్గొనే భారత ప్రతినిధివర్గానికి విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ టి. యన్. కౌల్ నాయకత్వం వహిస్తారు. అమెరికాలో భారత రాయబారి నవాబ్ అలీఅవర్‌ఖాన్ భారత ప్రతినిధివర్గంలో వుంటారు.

మద్యనిషేధం రద్దు

(1 వ పేజీ తరువాయి)

తొలగించడానికి శాసనసభాపక్షం గెజిపార్టీ ఏకగ్రీవంగా తన అభిప్రాయాన్ని తెలియజేసింది.

శాసనసభ బడ్జెట్ సమావేశం ముగిసేలోగా ఈ విషయంపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గతనెలలో శాసనసభకు తెలియజేశారు.

మద్యపాన నిషేధాన్ని ఎక్సిక్యూటివ్ ఉత్తర్వుల ద్వారా ఎత్తివేస్తారా? లేక ప్రతిపక్ష స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ ఉ. లక్ష్మన్న ముఖ్యమంత్రిని అడుగగా ఔనని సమాధానమిచ్చారు.

తెలంగాణా ప్రాంతంలో మద్యపాన నిషేధం అమలులో లేనందువల్ల ప్రస్తుతం ప్రభుత్వానికి పారిశ్రా రు. 17 కోట్లుగాని రు 18 కోట్లుగాని ఆదాయం వస్తుంది. ఆంధ్ర ప్రాంతంలో మద్యపాన నిషేధాన్ని ఎత్తివేయడంవల్ల ఆ మేరకు ఆదాయం రావచ్చునని అందరు.

అభివృద్ధి నత్రకాలకు నిధులను సమకూర్చు కొనేనిమిత్తం ఆంధ్రప్రాంతంలో మద్యపాన నిషేధాన్ని తొలగించాలని ప్రతిపక్ష నాయకులు ప్రతి సంవత్సరం డిమాండ్ చేస్తున్నారు.

మద్యనిషేధం విషయంలో గోపాల్ ఎ. ఐ. సి. సి తీర్మానాన్ని అమలు జరపవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప కాంగ్రెస్ ముఖ్యమంత్రులకు ఆదేశమిచ్చారు. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధాన్ని రద్దుచేసే తన కార్యక్రమంతో ముందుకు వెళుతున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చిందని యు ఎన్. ఐ. కథనం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్యనిషేధాన్ని రద్దు చేయబోవడంపట్ల తీవ్ర అసమ్మతిని తెలుపుతూ అఖిలభారత మద్యనిషేధ మండలి అధ్యక్షులు డాక్టర్ యస్‌పి లాసయ్యార్ శ్రీ నిజలింగప్పకు లేఖ వ్రాసిన వర్తమానం అయన పై ఉత్తర్వులిచ్చారు.

ఈ సమస్యను పరిష్కరించడానికి త్వరలో కాంగ్రెస్ ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నానని శ్రీనిజలింగప్ప తనటెలిగ్రాంలో ముఖ్యమంత్రులకు తెలిపారు.

అయితే కాంగ్రెస్ అధ్యక్షుని టెలిగ్రాఫ్ ఆదేశం. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు చాలా ఆలస్యంగా వచ్చిందని "అభిజ్ఞ"వర్గాలు తెలిపాయి. ఆంధ్రప్రాంతంలోని 11 జిల్లాలలో మద్యనిషేధం రద్దుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి అయినాయని, గెజిట్ ప్రకటనకుగాను ఆయా జిల్లాల కలెక్టర్‌లకు ఆదేశాలివ్వడం ఇప్పటికే జరిగిందని చెప్పబడింది.

దశకవారీ పద్ధతిలో ఏడు సంవత్సరాలలో పూర్తిగామద్యనిషేధాన్ని సాధించాలన్న గోపాల్ ఎ. ఐ. సి. సి. తీర్మానాన్ని అమలు జరపవలసిందిగా కాంగ్రెసు ముఖ్యమంత్రులకు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు వ్రాయవలసిందిగా డాక్టర్ యస్‌పి లాసయ్యార్ శ్రీ నిజలింగప్పను కోరారు.

ఈవిషయాన్ని ఏప్రిల్ 6 న జరిగిన కాంగ్రెసు కార్యవర్గసమావేశంలో చర్చించవలసింది అయితే ఆ సమావేశానికి శ్రీమురార్జీదేశాయ్ హాజరుకానందున చర్చించలేదు

సత్తెనపల్లి సబ్‌జైల్లో సాగుదార్ల నిర్బంధం

సత్తెనపల్లి, అక్టోబరు 6

సత్తెనపల్లి తాలూకా అర్వంపేట ప్రాంతంలో పారెస్టు బంజరు ఆక్రమించిన సాగుదార్లను అరెస్టుచేసి సత్తెనపల్లి సబ్ జైలులో నిర్బంధించిన తీరును ఖండిస్తూ తాలూకా పారెస్టు బంజరు ఆక్రమణదార్ల కార్యాచరణసంఘ నాయకులు శ్రీ గంజి మునయ్య క్రింది ప్రకటన గావించారు

ఈ నెల 1 వ తేదీన ప్రారంభమైన ఈ పోరాటంలో యిప్పటికి 117 మందిని అరెస్టు చేశారు ఈ బంజరు సాగుదార్లను మొదట్లో సబ్ జైలు అవరణలోనే వుంచారు. కాని, 6 వ తేదీన పరిసరందిని 6 గురు వుండగా ఒక్కొక్క జైలు గదిలో 30 మంది చొప్పున నిర్బంధంలో వుంచారు. అందువల్ల నిద్రపోయే అనుకొని కూర్చొనే స్థలం లేక గాలి పీల్చుకొనే వసతయినా లేక ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

అండీ తిప్పలు చూడనిరీరు

అంతే గాక, ప్రతి రోజున్ని అరెస్టుచేసిన రోజు, మరునాడు కోర్టులో హాజరు పెట్టే వరకూ వారికి తిండి, తిప్పల బాధ్యత చూడవలసి వుండగా, పోలీసు శాఖవారు తమకు ప్రభుత్వం డబ్బు యివ్వడనీ, తామే సొంతంగా భరించాల్సి వస్తుందని కొందరికి భోజనం పెట్టే కొందరికి పెట్టక యుక్కడ్లు పాలైస్తున్నారు. ఇది పోలీసువారి మోసమో, ప్రభుత్వ విధానమేనో అర్థంకావటంలేదు.

దీన్నిబట్టి, పోరాటం ఉధృతమవుతున్న యీ సమయంలో సాగుదార్లను భయకంపితుల్ని చేసి ఈ పోరాటాన్ని నీరుగార్చాలనే దుష్టయత్నాలు జరుగుతున్నాయనే భావించాల్సివుంది.

కనుక సాగుదార్లకు ఎలాంటి యిబ్బందులు లేకుండా వారిని రాజకీయ ఖైదీలుగా పరిగణించి కనీస సౌకర్యాలు కలుగజేయటం ప్రభుత్వం తన బాధ్యతగా గుర్తించాలని కోరుతున్నాను.

ఫిరాయింపుదారునికి సంవత్సరంపాటు మంత్రి పదవి నిరాకరణ:

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 7

పార్టీ ఫిరాయించిన వ్యక్తి ఒక పార్టీలో చేరి సంవత్సరం పూర్తికాకమునుపే అతనికి మంత్రిపదవి ఇవ్వరాదని కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు నేడు నిశ్చయించింది.

పార్లమెంటరీ బోర్డు గతంలో చేసిన నిర్ణయంలో కాస్త వ్యవధిని నిర్దేశించలేదు.

ఈ విషయాన్ని ఎ ఐ. సి. సి ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ ప్రకటిస్తూ హోం మంత్రిత్వశాఖ నియమించిన ఫిరాయింపుల పరిశీలక కమిటి సిఫారసులను ఈ రూపంలో బోర్డు ఆమోదించిందని తెలిపారు.

మాజీ కాంగ్రెస్ వాదులు కాంగ్రెస్‌లో చేరిన నాటినుండి సంవత్సర కాలాన్ని లెక్కచేస్తారని తెలియవచ్చింది

ఈ నిర్ణయంతో తక్షణం లాభపడేవారు మధ్యప్రదేశ్‌కు చెందిన ముగ్గురు లేదా నలుగురు శాసనసభ్యులున్నారు. ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా, ఆయన అనుయాయులు కూడా త్వరలో ఈ లాభం పొందుతారు.

బీహార్ విషయంలో నిర్ణయం వాయిదా

బీహార్‌లో మిశ్రమప్రభుత్వం ఏర్పాటుకు కాంగ్రెసుపార్టీని అనుమతించే విషయంలో కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు తననిర్ణయాన్ని శాశ్వతంగా వాయిదా వేసింది

బీహార్ కాంగ్రెస్ శాసనసభ పార్టీ నాయకుడు శ్రీ హరిహర్‌సింగ్ నాయకత్వాన్ని బలపరుస్తామని కొన్ని పార్టీలు ఇచ్చిన హామీ ఎంతవరకు స్థిరమైనదో తెలుసుకోనేందుకు ఆయనతో తిరిగి చర్చలు జరుపవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పను బోర్డుకోరింది.

313స్థానాలుగల బీహార్ శాసనసభలో కాంగ్రెసు బలం 115.

సూర్యమైతే రాంఘర్ రాజా పార్టీ అందిన జనతాపార్టీతో సంబంధం పెట్టుకోవాడాన్ని అభిప్రాయం బోర్డు సమావేశంలో ఏకగ్రీవంగా వ్యక్తమైంది.

స్వతంత్రపార్టీ సభ్యులు ముగ్గురు బేషరతుగా మిశ్రమ ప్రభుత్వాన్ని బలపరుస్తామని హామీయిచ్చారు.

శ్రీ హరిహర్‌సింగ్‌తోపాటు బీహార్ పి సి సి. అధ్యక్షులు శ్రీ ఎ. సి. శర్మ ప్రత్యేక ఆహ్వానంపై సమావేశానికి హాజరై రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిపై తమ అంచనాను వివరించారు.

శ్రీ కామరాజ్ మిశ్రహా మిగతా ఏడుగురు సభ్యులు సమావేశానికి వచ్చారు.

మణిపూర్ సమస్య

మణిపూర్ విషయంలో ఈ దశలో నిర్ణయం తీసుకోరాదని బోర్డు విశ్వసించిందని శ్రీ నిజలింగప్ప చెప్పారు 15 రోజుల తదుపరి ఏదైనా నిర్ణయం తీసుకోబడుతుందన్నారు

తెలంగాణా సమస్యపై చర్చ వాయిదా

శ్రీ కామరాజ్ ఈ సమావేశానికి హాజరు కానందున తెలంగాణా సమస్యను పార్లమెంటరీ బోర్డు చర్చించ లేదు

ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభాపార్టీ జులై 6 వ తేదీ సమావేశానికి పరిశీలకులుగా శ్రీయుతులు నిజలింగప్ప, కామరాజ్‌లు హాజరైనందున, వారిప్రస్తుత హోదాలో వారే తెలంగాణా సమస్యను చర్చించడం ఫలప్రదంగా వుంటుందని బోర్డు భావించింది.

జులై 6వ తేదీన రాష్ట్ర శాసనసభా పార్టీ తీర్మానమేకాక రాష్ట్ర శాసనసభా పార్టీ నాయకత్వం శ్రీ బ్రహ్మానందరెడ్డినుండి తెలంగాణా ప్రాంత వ్యక్తికి మారాలని శ్రీయుతులు నిజలింగప్ప, కామరాజ్ - ఇద్దరూ అభిప్రాయపడుతున్నారు.

ఉపఎన్నికలు

ఉపఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయం విషయంలో ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలో ఇక ముందు తమ సిఫారసులను నామినేషన్ తేదీకి 10 రోజుల ముందుగా కేంద్ర పార్లమెంటరీ బోర్డుకు పంపాలని నిశ్చయించింది

ఈ ఒప్పంద కాలంలో పి ఫారములు అందినప్పటికీ అభ్యర్థిగురించి పార్లమెంటరీ బోర్డు తన సొంత నిర్ణయాన్నిగైకొంటుంది

ఇటీవల ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలలో ప్రదేశ్ కాంగ్రెస్ అభ్యర్థిని చేతిలో అపకీర్తివర్గం అభ్యర్థి ఓడిపోయిన విషయం పాఠకులకు విదితమే.

సూర్యాపేటలో రెండు వేల గీత కార్మికుల ప్రదర్శన

అడ్డపన్ను హెచ్చింపుకు నిరసనగా

సూర్యాపేట, అక్టోబరు 8

సూర్యాపేట గ్రూపు కల్లుకాణాలపై అడ్డపన్నును రు. 10 వేల నుండి 28 వేలకు పెంచినందుకు నిరసనగా ఈ నెల 5 వ తేదీన రెండు వేల మంది గీత పారిశ్రామికులు ఇక్కడ బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు.

వేంపాటలో యింత పెద్ద మొత్తాన్ని హైదరాబాదు చెందిన బిడా కంట్రాక్టరు శ్రీ లింగాల పాండు పెంచాడు.

గత 10 సంవత్సరాలుగా ఈ సూర్యాపేట గ్రూపులో గీత కార్మికులే నడుపుకుంటున్నారు వీరిని ఏ కంట్రాక్టరు కూడా తీసుకునేందుకు యింతవరకూ ధైర్యం చేయలేదు.

స్థానిక భూస్వాముల మద్దతుతో శ్రీ లింగాలవాండు ఈ సంవత్సరం వల్లంతా జిల్లాలోని దాదాపు 20 30 గ్రామాలు అడ్డ పెంచాడు

ప్రదర్శనకు శ్రీ ధర్మభిక్షం, శ్రీ కొండా నాగయ్య, శ్రీ వి వెంకటయ్య శ్రీ చేకూరి పిచ్చయ్య, శ్రీ ఆనంతం బుచ్చిరాములు నాయకత్వం వహించారు.

ప్రదర్శన అనంతరం గాంధీ పార్కులో సమావేశం జరిగింది.

పంచవారపై పాక్షిక కంట్రోలు కొనసాగింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 7

ప్రస్తుతం పంచదారపైనున్న పాక్షిక కంట్రోలు పథకం 1969 70 లో కూడా కొనసాగుతుందని ప్రభుత్వం నేడు ప్రకటించింది.

1969 అక్టోబరు 1 నుండి 1970 సెప్టెంబరు 30 వరకు న్యూఢిల్లీలో పుత్పత్తిదేసిన పంచదారలో 70 శాతాన్ని నిర్ణయించిన లెవీ ధరల ప్రకారం ప్రభుత్వం కొనుగోలుచేసి కంట్రోలు ధరల ప్రకారం పంపిణీచేసింది. 30 శాతం పంచదార స్వేచ్ఛా అమ్మకానికి వుంటుంది.

బెంగాల్లో మార్క్సిస్టుల అధికారాయిత్యాలకు నిరసన:

రాష్ట్రవ్యాపిత సత్యాగ్రహానికి బంగ్లా కాంగ్రెస్ నిర్ణయం

కలకత్తా, అక్టోబరు 7

పశ్చిమ బెంగాల్ ఐక్య సంఘటన భాగస్వామి పార్టీలు ఘర్షణలకు వెంటనే స్వస్తి చెప్పకపోతే, రాష్ట్ర వ్యాపితంగా సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించనున్నట్లు బంగ్లా కాంగ్రెసు పరోక్షంగా మార్క్సిస్టుపార్టీని నేడు హెచ్చరించింది.

ఐక్యసంఘటన భాగస్వామి పార్టీలమధ్య ఘర్షణల కారణంగా గత అయిదారు నెలల పాలన కాలంలో అనేక వందలమంది ప్రాణాలు కోల్పోయారని బంగ్లా కాంగ్రెసు ఆమోదించిన తీర్మానంలో తెలియజేసింది.

అంతేకాక, రాష్ట్రంలో అన్ని జీవన రంగాలలో అరాజకం పూర్తిగా వ్యాపించివుందని కూడా తెలియజేసింది.

శుక్రవారి బంగ్లా కాంగ్రెసు రాష్ట్రకార్యదర్శి వర్గం ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని, బంగ్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి, రాష్ట్రమంత్రి శ్రీ సుశీల్ కుమార్ ధారా నేడు పత్రికలకు విడుదల చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

అహింసాయుత సత్యాగ్రహం రూపంలో జరిగే తమ పోరాట ఉద్యమ కార్యక్రమానికి బంగ్లాకాంగ్రెసు రాష్ట్ర మహాసభ తుదిరూపం యిస్తుందనీ, నవంబరు 1, 2 తేదీలలో బంకూరాలో ఆ మహాసభ జరుగుతుందనీ అజయ్ ముఖర్జీ చెప్పారు.

మార్క్సిస్టుపార్టీ పేరు ప్రస్తావించకుండా, ఐక్య సంఘటనలోని ఒక భాగస్వామి పార్టీ, ఐక్య సంఘటనలో యితర పార్టీల సభ్యులను సర్వసాధారణంగా భయకంపితులను చేస్తూ, వేధించడం జరుగుతోందనీ, వారు తమ పార్టీలో చేరకపోతే, వారిపై దాడులు చేయడం సర్వ సాధారణం అయిపోయిందనీ బంగ్లా కాంగ్రెసు తన తీర్మానంలో తెలిపింది.

శాంతి పరిస్థితులు మృగ్యం

ప్రజలు స్వేచ్ఛగా ఒక ప్రాంతంనుండి మరో ప్రాంతానికి వెళ్ళడానికి, శాంతియుతంగా జీవించేందుకు అవసరమైన పరిస్థితులు రాష్ట్రంలో మృగ్యమయాయని స్పష్టం చేసింది.

ఐక్యసంఘటనను రక్షించుకోవాలన్నా, అభివృద్ధికర పార్టీల మధ్య ఐక్యతను కాపాడుకోవాలన్నా, ఆ పార్టీ కొనసాగిస్తున్న ఆత్మహత్యా సదృశమైన కార్యకలాపాలకు స్వస్తి చెప్పాలని తీర్మానంలో తెలియజేసింది.

రాష్ట్రంలో శాంతి భద్రతలు మృగ్యమైపోయాయనీ, హత్యలు చేసినట్లు నేరాలో ఎవరు గురైన వారిపైనూడా శుద్ధబద్ధమైన దర్యాప్తు తీసుకోవడంలో పోలీసులు పూర్తిగా విఫలమౌతున్నారనీ, ఒకవిధంగా పోలీసులు ఎట్టిదర్యాప్తు తీసుకోవడంలేదనీ తీర్మానంలో తెలిపింది.

అనేకమంది బంగ్లా కాంగ్రెసు కార్యకర్తలపైన కూడా ఆ పార్టీ దాడులు జరిపినట్లు తెలిపింది.

జ్యోతిబాసు నిరాకరణ

గత అరు నెలల పరిపాలనాకాలంలో అనేక వందలమంది తగవడినట్లు, రాష్ట్రంలో పూర్తి అరాజక పరిస్థితి ఏర్పడినట్లు బంగ్లా కాంగ్రెసు చేసిన విమర్శను ఉపముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు ఇక్కడ వత్రికా గోష్ఠిలో నిరాకరించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగానే వున్నాయని అన్నారు.

రాష్ట్రంలో ఏవో కొన్ని దుర్ఘటనలు జరిగాయని అంగీకరిస్తూనే. బంగ్లా కాంగ్రెసు తీర్మానం అతిశయోక్తులతో కూడుకుని వుందని అన్నారు.

భారత విదేశ వాణిజ్య బ్యాంకు స్థాపనపై నిపుణుల సంఘం

బొంబాయి, అక్టోబరు 7

భారత విదేశ వాణిజ్య బ్యాంకును స్థాపించే విషయాన్ని పరిశీలించేందుకు రిజర్వు బ్యాంకుకు చెందిన బ్యాంకర్ల శాస్త్రీయ సంఘం ఒక నిపుణుల కమిటీని నియమించింది

రిజర్వు బ్యాంకు, స్టేట్‌బ్యాంకు ఉన్నతాధికారులు, జాతీయం చేయబడిన 14 బ్యాంకుల కస్టోడియన్లు ఇటీవల ప్రధానితో కలుసుకున్నప్పుడు భారత దేశ వాణిజ్యాన్ని అభివృద్ధిపరచే నిమిత్తం ఇలాంటి బ్యాంకును ఏర్పాటు చేయాలన్న ఆలోచనను గురించి చర్చించారు.

మేము జరిగిన రిజర్వు బ్యాంకుకు చెందిన బ్యాంకర్ల శాస్త్రీయ సంఘం సమావేశంలో నిపుణుల సంఘాన్ని







విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: పమిలపర్తి శ్రీకృష్ణ. మద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ.